విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..

PEN SATTA Telugu Daily



సంపుటి : 4 | సంచిక :170 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | గురువారం 5 నవంబర్ 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

క్రిప్టో మోసానికి చెక..

- తెనాలి మహిళకు రూ.15 కోట్ల రికవరీకి కోర్టు ఆదేశం!
- అంతర్జాతీయ క్రిప్టో ముఠా గుట్టురట్టు
- బ్లాక్‌చెయిన్ ఆధారాలతో సీఐడీ వేట
- నాలుగు ఖాతాల్లో క్రిప్టో ఆస్తులు ఫ్రీజ్
- ఎనిమిది మంది అరెస్ట్.. బాధితురాలికి ఊరట



అమరావతి

అంతర్జాతీయ స్థాయిలో సాగిన భారీ క్రిప్టోకరెన్సీ పెట్టుబడి మోసాన్ని ఆంధ్రప్రదేశ్ సీఐడీ ఛేదించింది. అధిక లాభాల ఆశ చూపి తెనాలికి చెందిన ఓ మహిళ నుంచి సుమారు రూ.15 కోట్లు కాజేసిన సైబర్ నేరగాళ్ల ముఠా గుట్టురట్టు చేసింది. బ్లాక్‌చెయిన్ - మిగతా3లో



మోదీని ఐదు నిమిషాల్లోనే ఎండగడతా!

- ట్రంప్ నియంత్రణలో ప్రధాని.. దేశద్రోహి అంటూ రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు
- మోదీతో ముఖామఖి చర్చకు సవాల్.. ఏడాదిలోపే ఎన్డీయే సర్కార్ కూలుతుందని జోస్యం
- అమిత్ షాపైనా విమర్శలు.. అదానీ పోర్టులో పట్టుబడిన డ్రగ్స్ ఏమయ్యాయని ప్రశ్న

రైతుకు బీమా పరిహారం త్వరగా అందించాలి!



- కేంద్ర సాయంపై చంద్రబాబు విజ్ఞప్తి
- కరవు, తుపాను బాధితులను ఆదుకోండి
- 200 రోజులకు ఉపాధి పనులు పెంచండి
- రైతుల రుణాల రీషెడ్యూలింగ్‌కు సహకరించండి

అమరావతి

ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఉదారంగా ఆర్థిక సాయం అందించాలని ముఖ్య మంత్రి చంద్రబాబు కోరారు. పంటల బీమా పరిహారాన్ని ఆలస్యం చేయకుండా రైతుల ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. కరవు, తుపాను నష్టాలతో సతమతమవుతున్న రాష్ట్రానికి ప్రత్యేక సాయం మంజూరు చేయాలని కేంద్ర బృందాన్ని కోరారు. గ్రామీణ ఉపాధి పథకం కింద పనిదినాలను 200కు పెంచాలని సూచించారు. కరవు పరిస్థితుల అంచనా కోసం రాష్ట్రంలో పర్యటించిన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీమ్ బుధవారం ముఖ్యమంత్రి - మిగతా3లో



అగ్నివీర్‌లకు కేంద్రం గుడ్‌న్యూస్..

- మరో రెండేళ్లు సైన్యంలో సేవలకు అవకాశం!
- 75 శాతం మందికి రెండో విడత సర్వీస్..
- ఆ తర్వాత రెగ్యులర్ ఫోర్స్‌లో చేరే ఛాన్స్
- నాలుగేళ్ల సేవా కాలం ఆరేళ్లకు పెంపు.. అధిక వేతనంతో అదనపు సర్వీస్
- కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు.. 850 ఫాస్ట్‌ట్రాక్ కోర్టులకు ఆమోదం

కొరియాలో మళ్లీ ఖాకీ వార్!



- రేషన్ బియ్యం వాహనాన్ని అడ్డుకున్న ఒడిశా పోలీసులు
- ఏపీ ఎన్నికల్లో ఓటు వేయొద్దంటూ ఒత్తిళ్లు.. గ్రామస్థుల ఆగ్రహం
- 21 గ్రామాల్లో 5 ఎంపీటీసీ స్థానాలు.. 2,883 మంది ఓటర్లు

భూమిపైకి నాసా టెలిస్కోప్.. భారత్‌కూ ముప్పు!

- దక్షిణ భారతంలో శకలాలు పడే అవకాశం..
- భూవాతావరణంలోకి ప్రవేశించనున్న 'స్విఫ్ట్' అబ్జర్వేటరీ
- ప్రమాదం చాలా తక్కువేనని నాసా అంచనా
- 22 ఏళ్ల అంతరిక్ష సేవలకు ముగింపు






రూ.600కే 1,000 కి.మీ. ఈవీ ప్రయాణం!

- రాత్రి విద్యుత్ యూనిట్ రూ.3కు ఇవ్వాలని గడ్కరీ ప్రతిపాదన
- పగటిపూట రూ.5గా నిర్ణయించాలని సూచన
- పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే భారీగా తగ్గనున్న ఖర్చు

అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా జాతీయ పరీక్షా విధానం ఉండాలి

- నందన్ నీలేకని నేతృత్వంలోని హై పవర్డ్ టాస్క్ ఫోర్స్ బృందంతో చంద్రబాబు భేటీ
- అన్ని రాష్ట్రాల ఏకాభిప్రాయంతో సంస్కరణలు చేపట్టాలని సీఎం సూచన
- విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా పరీక్షల విధానం ఉండాలన్న మంత్రి లోకేశ్
- పరీక్షల నిర్వహణలో సాంకేతికత వినియోగంపై దృష్టి సారించామన్న నీలేకని
- ఏపీలో అమలవుతున్న టెక్నాలజీ విధానాలపై టాస్క్ ఫోర్స్ ఆసక్తి



అమరావతి

భారతదేశంలోని విభిన్న రాష్ట్రాలు, విభిన్న భాషల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా జాతీయ పరీక్షా సంస్కరణలు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను గౌరవిస్తూ, ఏకాభిప్రాయంతో అత్యంత పారదర్శకమైన, విశ్వసనీయమైన జాతీయ పరీక్షా విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. దేశంలో ఏ ప్రాంతానికి చెందిన విద్యార్థికైనా, ఏ భాష మాట్లాడే వారికైనా న్యాయం జరిగేలా ఈ సంస్కరణలు రూపుదిద్దుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం అమరావతి సచివాలయంలో ఎగ్జామినేషన్ రిఫార్మ్స్ హై పవర్డ్ టాస్క్ ఫోర్స్ చైర్మన్ నందన్ నీలేకని నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రితో సమావేశమైంది. ఈ సందర్భంగా సచివాలయానికి విచ్చేసిన నీలేకనికి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ - మిగతా3లో

కోస్తాలో తుపాను.. రాయలసీమలో కరవు!

- మురసు ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు ఏరియల్ సర్వే
- తుపాను నష్టంపై సీఎం క్షేత్రస్థాయి పరిశీలన
- 388 మండలాల్లో కరవు.. కేంద్రానికి నివేదిక
- ఉపాధి హామీ పనిదినాలు 200కు పెంచాలి

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో ఒకవైపు తుపాను బీభత్సం.. మరోవైపు కరవు కష్టాలు ప్రభుత్వానికి సవాలుగా మారాయి. మురసు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం ఏరియల్ సర్వే నిర్వహించి నష్టాలను పరిశీలించారు. అనంతరం కరవు పరిస్థితుల అంచనాకు వచ్చిన అంతర్ మంత్రిత్వ కేంద్ర బృందం సభ్యులతో సమావేశమై రైతుల సమస్యలను వివరించారు. తుపాను, కరవు బాధితులను ఆదుకునేందుకు కేంద్రం తగిన ఆర్థిక సాయం అందించాలని కోరారు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోని తుపాను ప్రభావిత ప్రాంతాలను చంద్రబాబు హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. చిలకలూరిపేట, ఒంగోలు, కొత్తపట్నం, చినగంజాం, చీరాల, బాపట్ల ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, ముంపునకు గురైన గ్రామాలు, - మిగతా3లో



సీఈసీ, ఈసీలకు జీవితకాల రక్షణపై సుప్రీం ప్రశ్నలు!

- 2023 చట్టంలోని సెక్షన్ 16పై కేంద్రానికి నోటీసులు
- ఎన్నికల కమిషనర్లకు సంపూర్ణ మినహాయింపు సమంజసమేనా?
- సదుద్దేశంతో చేసిన పనులకే రక్షణ ఉండాలన్న పిటిషనర్
- ఎస్ఐఆర్ వివాదం, జ్ఞానేశ్ కుమార్ వ్యవహారాల ప్రస్తావన

నేడు జగన్ మీడియా ముందుకు!

తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రెస్‌మీట్

క్రిప్టో మోసానికి చెక్..



-మొదటిపేజీ తరువాయి

లావాదేవీలను విశ్లేషించి, విదేశీ క్రిప్టో ఎక్స్ఛేంజ్‌లోకి తరలించిన డిజిటల్ ఆస్తులను గుర్తించి స్తంభింపజేసింది. బాధితురాలికి ఆ ఆస్తులను తిరిగి అందించేందుకు గుంటూరు కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో అంతర్జాతీయ ముఠాకు చెందిన ఎనిమిది మందిని అరెస్ట్ చేసినట్లు సీఐడీ వెల్లడించింది.

అధిక లాభాల ఆశతో వల

తెనాలికి చెందిన మహిళను అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా చేసుకున్నారు. క్రిప్టోకరెన్సీలో పెట్టుబడులు పెడితే భారీ లాభాలు వస్తాయని నమ్మించారు. వారి మాటలు నమ్మిన బాధితురాలు విడతలవారీగా సుమారు రూ.15 కోట్ల విలువైన మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టింది. తొలుత తన బ్యాంకు ఖాతాల నుంచి 13 క్రిప్టో వాలెట్లకు నిధులు బదిలీ చేసింది. వీటిలో ఒకటి రాబిన్‌హుడ్ వాలెట్ కాగా, మరో 12 ఆన్‌చైన్ వాలెట్లు ఉన్నాయి. అనంతరం నిందితుల సూచనల మేరకు హనీకోంబ్ఏపీఐ.ఆర్గ్, అలీబార్బిట్.బిట్ అనే నకిలీ పెట్టుబడి ప్లాట్‌ఫామ్‌లకు క్రిప్టోకరెన్సీని బదిలీ చేసింది.

27 లావాదేవీలతో నిధుల తరలింపు

బిట్‌కాయిన్, సోలానా, డాగీకాయిన్ రూపంలో సుమారు 1.5 మిలియన్ డాలర్ల విలువైన 27 లావాదేవీలు జరిగినట్లు దర్యాప్తులో గుర్తించారు. బాధితురాలి నుంచి అందిన క్రిప్టో ఆస్తులను నిందితులు నేరుగా తమ ఖాతాల్లోకి తీసుకోకుండా పలు దశల్లో మళ్లించారు. మ్యూల్ ఖాతాలు, ఇతర మధ్యవర్తి ఖాతాల ద్వారా నిధులను తరలిస్తూ వాటి అసలు మూలాలను గుర్తించడం కష్టతరం చేసేలా వ్యవహరించారు. చివరకు ఈ నిధులు కేమన్ ఐలాండ్స్ కేంద్రంగా పనిచేసే గేట్ గ్లోబల్ కార్పొరేషన్‌కు చేరినట్లు సీఐడీ గుర్తించింది.

బ్లాక్‌చెయిన్ విశ్లేషణతో కీలక ఆధారాలు

క్రిప్టో లావాదేవీలను గుర్తించడం కోసం సీఐడీ అధికారులు సాంకేతిక దర్యాప్తు చేపట్టారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (×4జ) సహకారం తీసుకున్నారు. బ్లాక్‌చెయిన్ లావాదేవీలను క్షుణ్ణంగా విశ్లేషించి, 15 బిట్‌కాయిన్ లావాదేవీలను గేట్.ఐఓ ఎక్స్ఛేంజ్‌లోని నాలుగు ఖాతాలతో అనుసంధానించారు. ఈ ఖాతాలు అంతర్జాతీయ నేర ముఠాకు చెందినవిగా గుర్తించి, న్యాయపరమైన ప్రక్రియ ద్వారా వాటిలోని క్రిప్టో ఆస్తులను స్తంభింపజేశారు.

ఎనిమిది మంది అరెస్ట్.. ఛార్జిషీట్ దాఖలు

ఈ అంతర్జాతీయ సైబర్ నేర ముఠాతో సంబంధం ఉన్న ఎనిమిది మందిని సీఐడీ అరెస్ట్ చేసింది. వీరిలో ఇద్దరు హైదరాబాద్‌కు చెందినవారు కాగా, మరో ఇద్దరు మహారాష్ట్రకు చెందినవారు. మిగిలిన వారిలో ఇద్దరు చైనాకు, ఒకరు మలేషియాకు, మరొకరు పోర్చుగల్‌కు చెందినవారు ఉన్నారు. నిందితులపై గుంటూరులోని సంబంధిత న్యాయస్థానంలో ఛార్జిషీట్ కూడా దాఖలు చేసినట్లు సీఐడీ తెలిపింది.

అక్టోబర్ 30న కోర్టు కీలక ఉత్తర్వులు

ఈ కేసులో గుంటూరులోని ఆరో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ సీఐడీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం అక్టోబర్ 30, 2026న ఆస్తుల తిరిగి అప్పగింతకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. స్తంభింపజేసిన నాలుగు ఖాతాల్లోని క్రిప్టో ఆస్తులను అప్పటి మార్కెట్ విలువ ప్రకారం యూఎస్‌డీటీ (ఖూణు)గా మార్చాలని గేట్ గ్లోబల్ కార్పొరేషన్‌ను ఆదేశించింది. ఆ మొత్తాన్ని బాధితురాలు సూచించిన క్రిప్టో వాలెట్‌కు బదిలీ చేయాలని స్పష్టం చేసింది. ఈ ఆదేశాలతో బాధితురాలికి సొమ్ము తిరిగి అందే ప్రక్రియకు మార్గం సుగమమైంది. అయితే, ఆ మొత్తం ఇప్పటికే ఆమె వాలెట్‌లో జమైందని కాకుండా, బదిలీ చేయాలని కోర్టు ఆదేశించిందని సీఐడీ ప్రకటన స్పష్టం చేస్తోంది.

అధిక లాభాల హామీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

క్రిప్టోకరెన్సీ, ఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో అధిక లేదా హామీతో కూడిన లాభాలు వస్తాయని చెప్పే వ్యక్తులు, సంస్థల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐడీ సూచించింది. తెలియని ప్లాట్‌ఫామ్‌లలో పెట్టుబడులు పెట్టవద్దని, అనుమానాస్పద లింకులు, వాలెట్లకు డబ్బు బదిలీ చేయవద్దని హెచ్చరించింది. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన సైబర్ మోసంలో డిజిటల్ ఆస్తులను గుర్తించి, బాధితురాలికి తిరిగి అందించేలా కోర్టు ఉత్తర్వులు సాధించడం దర్యాప్తులో కీలక విజయమని అధికారులు పేర్కొన్నారు.

కోస్తాలో తుపాను.. రాయలసీమలో కరవు!



-మొదటిపేజీ తరువాయి

దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. కారంచేడు, కొత్తపట్నం, చీరాల, చిలకలూరిపేట, పర్చూరు ప్రాంతాల్లో నిలిచిన ముంపు నీటిని వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. రహదారులపై రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.

ఏలూరు గిరిజన ప్రాంతాల్లో భారీ వర్షాలు

ఏలూరు జిల్లాలోని బుట్టాయగూడెం, వేలేరుపాడు, పోలవరం, జీలుగుమిల్లి, కొయ్యలగూడెం తదితర గిరిజన ప్రాంతాల్లో భారీ వర్షాలు కొనసాగుతున్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కొన్ని ప్రాంతాల్లో చిన్న నీటిపారుదల చెరువులు పొంగిపొర్లుతున్నట్లు తెలిపారు. వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు.

388 మండలాల్లో కరవు

మరోవైపు రాష్ట్రంలో కరవు పరిస్థితులను అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందం సభ్యులతో చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ నెల 2, 3 తేదీల్లో రెండు బృందాలుగా కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పర్యటించిన అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ పరిస్థితులను చంద్రబాబు కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. కోస్తాంధ్ర తుపానులతో ఇబ్బందులు పడుతుంటే, రాయలసీమతో పాటు ఇతర ప్రాంతాలు వర్షాభావం, ఎల్‌నినో ప్రభావంతో కరవును ఎదుర్కొంటున్నాయని తెలిపారు.

అనంతపురంలో ఆందోళనకర పరిస్థితులు

ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవడంతో ఖరీఫ్ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం వివరించారు. దేశంలోనే రెండో అత్యల్prప వర్షపాతం నమోదైన జిల్లాగా అనంతపురం పరిస్థితి ఆందోళనకరంగా ఉందని పేర్కొన్నారు. సాగునీరు, తాగునీరు, పశుగ్రాసం కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే 21 జిల్లాల్లోని 388 మండలాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించి, నష్టాల అంచనాతో కేంద్రానికి నివేదిక సమర్పించినట్లు చెప్పారు. వారం రోజుల్లోగా మరింత సమగ్ర నివేదికను పంపుతామని వెల్లడించారు.

ఉపాధి హామీ పనిదినాలు 200కు పెంచాలి

కరవు పరిస్థితులను అధిగమించేందుకు ప్రకృతి వ్యవసాయాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఇందుకోసం వీబీ-జీ రామ్‌జీ పథకం కింద పనిదినాలను 200కు పెంచాలని కేంద్ర బృందాన్ని కోరారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పనులకు కూడా వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనివల్ల వ్యవసాయ కూలీల కొరత తగ్గడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.

రైతులకు కేంద్రం అండగా నిలవాలి

కరవు కారణంగా రైతుల ఆదాయాలు తగ్గి, వ్యవసాయ రుణాల చెల్లింపుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చంద్రబాబు తెలిపారు. అర్హులైన కరవు బాధిత కుటుంబాలకు డ్రాట్ కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని, రైతుల రుణాల రీషెడ్యూలింగ్‌కు సహకరించాలని కోరారు. పంటల బీమా క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించి పరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పశుగ్రాసం, తాగునీటి సరఫరాకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

నీటి వనరుల అభివృద్ధికి సహకరించాలి

భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడంతో అనేక ప్రాంతాల్లో బోర్లు వేసినా ఆశించిన ఫలితాలు రావడం లేదని సీఎం వివరించారు. తాత్కాలికంగా తాగునీటిని సరఫరా చేయడంతో పాటు దీర్ఘకాలిక పరిష్కారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. జల్ జీవన్ మిషన్ విస్తరణకు కేంద్రం సహకరించాలని, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, అనుసంధానానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

15 రోజుల్లో కేంద్రానికి నివేదిక

రాష్ట్రంలో కరవు పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలనలు, ప్రభుత్వం అందించిన వివరాలను పరిశీలించిన అనంతరం 15 రోజుల్లో కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని ×వీజు సభ్యులు తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా రాష్ట్రానికి అందించాల్సిన సాయంపై కేంద్రం తదుపరి చర్యలు తీసుకోనుంది. మరోవైపు కోస్తాంధ్రలో తుపాను కారణంగా పంటలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాన్ని కూడా చంద్రబాబు కేంద్ర బృందం దృష్టికి

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డికి ఈడీ కస్టడీ

ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డిని రెండు రోజులు విచారించనున్న అధికారులు

ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి ఈశ్వర్ అత్యంత సన్నిహితుడు

ఆర్థిక లావాదేవీలు, ఇతరుల ప్రమేయంపై ఈడీ ఆరా

ఆంధ్రప్రదేశ్ మద్యం రవాణా కుంభకోణం కేసులో దర్యాప్తు ముమ్మరమైంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డిని రెండు రోజుల పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీకి అనుమతిస్తూ నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో అధికారులు అతడిని కస్టడీలోకి తీసుకుని విచారించనున్నారు. ప్రస్తుతం విజయవాడ జైలులో ఉన్న ఈశ్వర్ రెడ్డిని ఈడీ అధికారులు పీటీ వారెంట్‌పై నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. అతడిని తమ కస్టడీకి ఇవ్వాలని కోరగా, న్యాయస్థానం రెండు రోజులకు అనుమతించింది. అంతకుముందు ఈశ్వర్‌కు ఈ నెల 16వ తేదీ వరకు కోర్టు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ఏపీ లిక్కర్ స్కామ్‌లో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కెసిరెడ్డికి ఈశ్వర్ అత్యంత సన్నిహితుడని ఈడీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో, ఈ కుంభకోణంలో ఈశ్వర్ పాత్ర, జరిగిన ఆర్థిక లావాదేవీలు, తెరవెనుక ఉన్న ఇతర కీలక వ్యక్తుల ప్రమేయంపై ఈడీ అధికారులు లోతుగా ఆరా తీయనున్నారు. ఈ రెండు రోజుల విచారణలో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.



రైతుకు బీమా పరిహారం త్వరగా అందించాలి!



-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబుతో సమావేశమైంది. ఈ నెల 2, 3 తేదీల్లో రెండు బృందాలుగా కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించింది. రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని, ముఖ్యంగా రాయలసీమలో సాగు, తాగునీరు, పశుగ్రాసం సమస్యలు తీవ్రంగా ఉన్నాయని సీఎం వివరించారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 388 మండలాలను కరవు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించినట్లు తెలిపారు.

ఉపాధి పనిదినాలు 200కు పెంచాలి

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు వీబీజీ రామ్‌జీ పథకం కింద పనిదినాలను 200కు పెంచాలని చంద్రబాబు కోరారు. వ్యవసాయ పనులకు ఈ పథకాన్ని వినియోగించుకునేలా వెసులుబాటు కల్పిస్తే రైతులకు కూలీల కొరత తగ్గడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. అర్హులైన కరవు బాధిత కుటుంబాలకు డ్రాట్ కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని, రైతుల రుణాల రీషెడ్యూలింగ్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

పంటల బీమా క్లెయిమ్‌లు త్వరగా పరిష్కరించాలి

పడిపోయిన భూగర్భ జలమట్టాలను పెంచేందుకు జల్ జీవన్ మిషన్‌ను విస్తరించాలని సీఎం సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధి, అనుసంధానానికి కేంద్రం సహకరించాలని కోరారు. పంటల బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం లేకుండా రైతుల ఖాతాల్లో పరిహారం జమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు పశుగ్రాసం, తాగునీటి సరఫరాకు ప్రాధాన్యం ఇవ్వాలని వివరించారు.

15 రోజుల్లో కేంద్రానికి నివేదిక

రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివరాలు, క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా 15 రోజుల్లో కేంద్రానికి నివేదిక సమర్పిస్తామని బృందం సభ్యులు ముఖ్యమంత్రికి తెలిపారు. మరోవైపు కోస్తాంధ్ర జిల్లాల్లో తుపాను కారణంగా పంటలు, ఇతర రంగాలకు జరిగిన నష్టాన్ని కూడా చంద్రబాబు కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. వరుస ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రాష్ట్రాన్ని ఆదుకునేందుకు తగిన ఆర్థిక సాయం అందించాలని కోరారు.

అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా



జాతీయ పరీక్షా విధానం ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

సాదరంగా స్వాగతం పలికారు. ఈ భేటీలో టాస్క్ ఫోర్స్‌కు పలు కీలక సూచనలు చేసిన చంద్రబాబు, నేటి తరం విద్యార్థులు, యువత ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరీక్షల విధానంలో మార్పులు రావాలని అన్నారు. విద్య కేవలం పరీక్షలు, మార్కులకే పరిమితం కాకూడదని, విద్యార్థులలో నైపుణ్యాలు, సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించేలా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు.

విద్యార్థులపై ఒత్తిడి తగ్గాలి: మంత్రి లోకేశ్

ఈ సమావేశంలో పాల్గొన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, దేశవ్యాప్తంగా పరీక్షల విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని తగ్గించేలా పరీక్షల విధానాన్ని సరళీకరించాలని సూచించారు. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి విద్య, ఉద్యోగాల కోసం వెళ్లేటప్పుడు భాష, విద్యా విధానం, ధ్రువీకరణ పత్రాల పరంగా ఎదురయ్యే ఇబ్బందులను తొలగించేందుకు జాతీయ స్థాయిలో సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ వినియోగం గురించి వివరిస్తూ, రాష్ట్రంలో 'డేటా లేక్' ద్వారా వివిధ రంగాల సమాచారాన్ని ఒకేచోట సమీకరించి, మెరుగైన పాలనా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు.

పరీక్షల విధానంలో సమూల మార్పులే లక్ష్యం: నందన్ నీలేకని

అనంతరం టాస్క్ ఫోర్స్ ఛైర్మన్ నందన్ నీలేకని మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో పేపర్ లీకేజీలను పూర్తిగా అరికట్టడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడంపై తాము ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిపారు. ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను పటిష్టం చేయడం, డిజిటల్ ఫోరెన్సిక్స్ విభాగాలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేస్తున్నామని వివరించారు. ఈ సంస్కరణల రూపకల్పనలో భాగంగా తాము వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నామని, ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్కరణలపై అభిప్రాయాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికతను వినియోగించి అమలు చేస్తున్న విధానాలపై ఆయన ప్రత్యేక ఆసక్తిని వ్యక్తం చేశారు.

నేడు జగన్ మీడియా ముందుకు!

తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించనున్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మధ్యాహ్నం 3.30 గంటలకు ఈ ప్రెస్‌మీట్ జరగనుంది. రాష్ట్రంలోని సమకాలీన రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలపై ఆయన మీడియాతో మాట్లాడనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

తాజా రాజకీయ పరిణామాలపై చర్చ

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై జగన్ తన అభిప్రాయాలను వెల్లడించే అవకాశం ఉంది. ఇటీవల చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు, ప్రభుత్వ నిర్ణయాలు, ప్రతిపక్షంగా వైఎస్సార్‌సీపీ అనుసరించనున్న వైఖరిపై ఆయన మాట్లాడతారని పార్టీ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది.

పార్టీ శ్రేణుల్లో ఆసక్తి

జగన్ మీడియా సమావేశం నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వ్యాఖ్యల కోసం ఎదురుచూస్తున్నారు. ప్రెస్‌మీట్‌లో ఏయే అంశాలను ప్రస్తావిస్తారు? ప్రభుత్వంపై ఎలాంటి విమర్శలు చేస్తారు? భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై ఏమైనా

నేడు జెడ్పిటిసి ఎంపిటిసిల ఎన్నికలకు పోలింగ్

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని సూచించిన ఆర్డీవో



అమరాపురం, పెన్ సత్తా నవంబర్ 4::అమరాపురం జెడ్పిటిసి, ఎంపిటిసిల ఎన్నికలకు గురువారం ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల దాకా అన్ని ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా ఒక జడ్పిటిసి, 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 56పోలింగ్ బూత్ లను అధికారులు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 47231 వేలు ఉండగా 23599 పురుష ఓటర్లు,23632 మహిళా ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా అమరాపురం, హేమావతి గ్రామపంచాయతీలో ఏడువేల పైచిలుకు ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం అమరాపురం మండలంలో 16 ఎంపిటిసి స్థానాలకు గాను టిడిపి అభ్యర్థులు 16 మంది, వైకాపా అభ్యర్థులు 16 మంది, జాతీయ కాంగ్రెస్ పార్టీ08మంది, సిపిఐ02, జనసేన01, స్వతంత్ర అభ్యర్థి01 వంతున మొత్తం 44 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అమరాపురం జిల్లా పరిషత్ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరఫున శివరుద్రప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున హలుకూరు కాంతరాజులు బరిలో ఉన్నారు. ప్రస్తుతం అమరాపురం మండల పరిషత్ ఎంపీపీ స్థానాన్ని ఎస్సీ మహిళకు రిజర్వేషన్ కేటాయించడం ద్వారా మండలంలో ప్రస్తుతం హేమావతి 1, తమ్మడేపల్లి 2 ఎంపిటిసి స్థానాలను మహిళ ఎస్సి రిజర్వేషన్లను కేటాయించడం జరిగింది. మండలంలో జరుగుతున్న జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ సందర్భంగా సామాగ్రిని రిటర్నింగ్ అధికారి సయ్యద్ హఫీజుల్లా, ఎంపీడీవో రామారావు ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామాగ్రిని సంబంధిత పోలింగ్ సిబ్బంది ప్రత్యేక వాహనాల ద్వారా పంపించడం జరిగింది. ఈ సందర్భంగా మడకశిర రూరల్ సీఐ రాజకుమార్, ఎస్సై వలిభాషలు తమ సిబ్బందితో పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడానికి అన్ని ఏర్పాట్లను చేశారు.

పోలింగ్ సామాగ్రి తరలింపును పరిశీలించిన ఆర్డీవో నాగలక్ష్మి

అమరాపురం మండలంలో పోలింగ్ సామాగ్రి తరలింపును మడకశిర ఆర్డీవో నాగలక్ష్మి బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ విధులకు విచ్చేసిన ఉద్యోగులకు సరైన భోజనానికి కల్పించలేదని ఆర్డీవోకు సంబంధించిన అధికారులు విన్నవించారు.సంబంధిత అధికారులపై ఆర్డీవో అసహనాన్ని వ్యక్తం చేశారు. మరలా ఇలాంటి సమస్య తలెత్తకుండా పోలింగ్ సిబ్బందికి సరైన భోజన వసతిని ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆర్డిఓ ఆదేశించారు. భోజన వసతిని ఇలాంటి ఇబ్బంది లేకుండా కల్పిస్తామని ఎంపీడీవో ఆర్డీవోకు వివరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ హనుమంతు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ ఫాల్ లు పాల్గొన్నారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం.. నేడు పోలింగ్



యాడికి, పెన్ సత్తా నవంబర్ 4: యాడికి మండల కేంద్రంలోని గురువారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఎన్నికల నిబంధనల మేరకు మంగళవారం సాయంత్రంతో అభ్యర్థుల ప్రచార పర్వం ముగిసింది. దీంతో ఎన్నికల నిర్వహణకు ఎంపీడీవో వీరరాజు, డిప్యూటీ ఎంపీడీవో శశికళ ఏర్పాట్లు పూర్తి చేశారు. మండల జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో యాడికి సీఐ శ్రీనివాసులు మండల స్థాయి పోలింగ్ కేంద్రాలు, ప్రధాన కూడళ్ల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు

రైలు కింద పడి తల్లి కూతుర్లు ఆత్మహత్య



పెన్ సత్తా నవంబర్ 4:యాడికి మండల కేంద్రంలో వేములపాడు రైల్వే గేట్ వద్ద రైలుకింద పడి తల్లి కూతుర్లు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు యాడికి మండలం పుప్పాల గ్రామానికి చెందిన ప్రత్యూష తన కుమార్తెలు పల్లవి (4), భావన (7) తో కలిసి వేములపాడు రైల్వే గేట్ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు కుటుంబ కలహాలు నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం చోటు చేసుకుంది రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు యాడికి మండలం పుప్పాల గ్రామానికి చెందిన ప్రత్యూష తన కుమార్తెలు పల్లవి (4), భావన (7) తో కలిసి వేములపాడు రైల్వే గేట్ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు కుటుంబ కలహాలు నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని ఆత్మహత్యకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు

పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తాం: మంత్రి పి. నారాయణ..

- మంత్రి నారాయణకు స్వాగతం పలికిన మంత్రి సవితమ్మ
- మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లకు అభినందనలు తెలిపిన మంత్రి నారాయణ



పెనుకొండ, పెన్ సత్తా నవంబర్ 4::పెనుకొండ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ బుధవారం పెనుకొండలోని మంత్రి సవితమ్మ క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ త్రివేంద్ర నాయుడుతో పాటు కౌన్సిలర్లను ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతి వార్డులోని సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిం చాలని తెలిపారు.పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం మంత్రి సవితమ్మతో కలిసి రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల కార్యాచరణపై సమాలోచనలు జరిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, ఎన్నికల పరిశీలకులు సోమశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు శ్రీరాములు యాదవ్ పెనుకొండ మున్సిపల్ చైర్మన్ త్రివేంద్ర నాయుడు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇది అనంత ప్రజల విజయం

- అనంతపురం కార్పొరేషన్‌లో వైసీపీ విజయంపై జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పందన
- ఎన్నికల్లో తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- గెలుపొందిన మేయర్, కార్పొరేటర్లకు అభినందనలు
- దోపిడీదారులు, కబ్జాకోరుల నుంచి నగరాన్ని కాపాడుతాం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రత్యేక కార్యాచరణ : రమేష్‌గౌడ్
- ప్రజాభిప్రాయాన్ని గౌరవించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగర అభివృద్ధికి సహకరించాలి

అనంతపురం, పెన్ సత్తా నవంబర్ 4::అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంపై వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పందించారు. ఈ విజయాన్ని అనంతపురం ప్రజలకు అంకితం ఇస్తున్నట్లు చెప్పారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మేయర్‌గా గెలుపొందిన రమేష్‌గౌడ్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ "అనంతపురం నగర మేయర్ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి రమేష్‌గౌడ్‌కు విజయాన్ని సమకూర్చిన ప్రజలకు ధన్యవాదాలు. ఇది ప్రజా విజయం. ఈ గెలుపు వెనుక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు, మేధావులు అందరూ ఉన్నారు. వాళ్లందరికీ ధన్యవాదాలు. ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల మీద అధికార పార్టీ వాళ్లు అనేక కుట్రలు చేశారు. ప్రలోభాలకు ప్రయత్నించారు. అవన్నీ తట్టుకుని అదరకుండా..బెదరకుండా పార్టీ శ్రేణులు ముందుకు సాగారు. వైసీపీ గెలుపే లక్ష్యంగా పని చేశారు. అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నా" అని తెలిపారు.

కాపలాదారులుగా ఉంటాం

కూటమి ప్రభుత్వం వచ్చాక అనంతపురంలో ప్రశాంతత కరువైందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో అనేక భూదందాలు, దోపిడీలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. అధికార పార్టీ నేతల అవినీతి పెరిగిపోయిందని చెప్పారు. ఎన్నికల సమయంలో ఈ నగరాన్ని ప్రశాంతంగా ఉంచుతాం.. అవినీతి పరులు, దౌర్జన్యకారుల నుంచి కాపాడుతాం అని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. తమను నమ్మి గెలిపించిన ప్రజలకు కాపలాదారులుగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా మేయర్, కార్పొరేటర్లు పని చేస్తారని తెలిపారు. నగర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

గెలిచిన అనంతపురం ఆత్మగౌరవం

అనంతపురం ఆత్మగౌరవానికి, ఢిల్లీ అహంకారానికి మధ్య ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రజలు అనంతపురం ఆత్మగౌరవాన్ని గెలిపించారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికలను జిల్లా కలెక్టర్, ఎస్పీలు నిష్పక్షపాతంగా జరిపించారని.. వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఇప్పటికైనా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలన్నారు. నామినేషన్ల నుంచి ప్రచారం, పోలింగ్ వరకు జరిగిన ప్రతి ఘటననూ ప్రజలు నిశితంగా గమనించారని తెలిపారు. ఈ రోజు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం ఫలితాలే వచ్చేవని అన్నారు. తాడిపత్రి వంటి ప్రాంతంలో కౌన్సిలర్ అభ్యర్థులతో విత్ డ్రాలు చేయించినా.. ఏజెంట్లను కట్టడి చేసినా వైసీపీ సానుకూల ఓట్లను సాధించినట్టు చెప్పారు. మొత్తం 59 వేల ఓట్లు పోల్ అయితే తాము ప్రచారం చేయకపోయినా 16400 ఓట్లు పడిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక్కడ సజావుగా ఎన్నిక జరిగి ఉంటే ఫలితం వేరే విధంగా ఉండేదని తెలిపారు. కూటమి పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని తెలిపారు. అనంతపురం నగరంలో మేయర్‌తో పాటు గెలిచిన అన్ని పార్టీల కార్పొరేటర్లు కలిసికట్టుగా పని చేసి నగర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోండి

జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. అధికార పార్టీ గూండాలు దాడులు చేస్తారని భయపడొద్దని అన్నారు. మీకు నచ్చిన వారికి ఓటు వేయాలన్నారు. జిల్లా అంతా ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని అధికార యంత్రాంగాన్ని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పోలింగ్ బూత్‌ల వద్ద అలజడులు లేకుండా చూడాలని కోరారు.

ప్రజాభిప్రాయాన్ని గౌరవించి అభివృద్ధికి సహకరించండి

అనంతపురం ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని మేయర్‌గా గెలిచిన రమేష్‌గౌడ్ కోరారు. అనంతపురం కార్పొరేషన్ ఏర్పడినప్పటి నుంచి జరిగిన ఎన్నికలకు, ఈ ఎన్నికకు తేడా ఉందన్నారు. " ఈ ఎన్నికల్లో నాకు అవకాశం కల్పించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అన్ని విధాలుగా ముందుండి నడిపించిన అనంత కుటుంబానికి, మరీ ముఖ్యంగా వైసీపీ కుటుంబ సభ్యులకు, ఈ అనంతపురం ప్రజలకు, అన్ని వర్గాల వారికి ధన్యవాదాలు. 15 రోజులుగా ఎలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు జరిగాయో తెలుసు. నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు భయభ్రాంతులకు గురి చేశారు. అందుకే పోలింగ్ శాతం తగ్గింది. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎన్నికలు జరిగి ఉంటే 80 శాతం పోలింగ్ జరిగేది. పోలింగ్ రోజు గూండాలు, రౌడీలు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించారు. ఈ ఎన్నికల్లో గెలిచిన, ఓడిన అభ్యర్థులంతా కలిసికట్టుగా ఉండి ప్రజలకు మంచి చేద్దాం. అనంతపురం నగర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్దాం. ఇప్పటి వరకు మాపై కుట్రలు, కుతంత్రాలు చేశారు. అయినా వైసీపీ నిలబడింది. ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి. లేనిపక్షంలో భవిష్యత్‌లో పెద్ద స్థాయిలో ప్రజలే గుణపాఠం చెబుతారు. కార్పొరేషన్‌లో ఎలాంటి అవినీతికి తావివ్వం. పోలింగ్ రోజు వైసీపీ కార్యకర్తలు ప్రాణాలకు తెలగించి అడ్డుకుని నిలిచారు. అందరూ ధన్యవాదాలు" అని రమేష్‌గౌడ్ తెలిపారు.



ఎంపీటీసీ స్థానాలకు పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం



హిందూపురం, పెన్ సత్తా నవంబర్ 4:మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలో 15 ఎంపీటీసీ స్థానాలు, ఒక జెడ్పీటీసీ స్థానం పోలింగ్ నివారణకు సర్వం సిద్ధం చేశారు. ఉన్నాయి. హిందూపురం మండలంలో 15 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు మొత్తం 43,155 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి (పీవో), ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి (ఏపీవో) చొప్పున మొత్తం 52 మంది పీవోలు, 52 మంది ఏపీవోలను నియమించారు. అలాగే సుమారు 230 మంది ఇతర పోలింగ్ అధికారులు (ఓపీవోలు) ఎన్నికల విధులు నిర్వహించనున్నారు. ఎన్నికల ఏమైనా కోసం కూలింగ్ అధికారులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి పోలింగ్ సామాగ్రి ని సిద్ధం చేసుకుని ఆయా పంచాయ తీలకు తరలి వెళ్లారు.

టీడీపీ లో చేరిన రంగేపల్లి వైసీపీ ప్రముఖ సీనియర్ నాయకులు,మాజీ డీలర్ మరియు కార్యకర్తలు



సోమందేపల్లి, పెన్ సత్తా నవంబర్ 4:మండలశీ రంగేపల్లి గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ లో చేరడం జరిగినది.పార్టీలో చేరిన వారిలో సోమశేఖర్,అంజినప్ప, షేటప్ప మరియు 20 కుటుంబాల కార్యకర్తలు, తదితరులు పై వారందరికీ రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి సవితమ్మ ఆధ్వర్యములో మరియు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి పెనుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులమై టీడీపీ లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు చెన్నాపురం అంజి,కొత్తపల్లి శేషప్ప,హనుమంతు,జేసీబీ అరవింద్,ఇటుకల చంద్ర,రవి,డైరీ అంజి,రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా...





పోలీసు సిబ్బందికి కీలక ఆదేశాలు.. నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచన...

చోడవరం పెన్ సత్తా నవంబర్ 4: గురువారం జరగనున్న ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ పోలీసు అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

ఈ మేరకు బుధవారం చోడవరం పాలిటెక్నిక్ కళాశాల మైదానాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ ఎన్నికల విధులకు హాజరైన పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగేలా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రత కల్పించాలని తెలిపారు. ఏ రాజకీయ పార్టీకి, అభ్యర్థికి అనుకూలంగా వ్యవహరించకుండా పోలీసులు పూర్తిగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఓటర్ల క్యూలైన్లను క్రమబద్ధీకరిస్తూ పోలింగ్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. ఎక్కడైనా గొడవలు, వివాదాలు లేదా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది సమయానికి హాజరై తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సామగ్రి, ఈవీఎంలు, సంబంధిత రికార్డులకు తగిన భద్రత కల్పించాలని పేర్కొన్నారు.ఎంపీటీసీ , జడ్పీటీసీ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి శాంతిభద్రతలను కాపాడాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విధుల ఇన్‌చార్జ్ పి.వి.వి. నరసింహారావు, చోడవరం సీఐ పి. అప్పలరాజు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు....

రాంకీ ఫౌండేషన్ ఉపకార వేతనాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి . విశాఖ ఫార్మాసిటీ ఎండీ హీరాలాల్ సామారియా.







పరవాడ పెన్ సత్తా నవంబర్ 4: విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధుల సహకారంతో రామ్ కీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 145 మంది విద్యార్థినీ విద్యార్థులకు రూ.15,22,500 విలువైన ఉపకార వేతనాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఫార్మాసిటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ హీరాలాల్ సామారియా పాల్గొని విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తల్లిదండ్రులు ప్రతిరోజూ తమ పిల్లల చదువు, ప్రవర్తన, అలవాట్లను గమనిస్తూ వారికి తగిన సమయాన్ని కేటాయించాలన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారి ఆలోచనలు, అభిరుచులను తెలుసుకొని అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తే వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలిపారు. ఫార్మాసిటీ లైజనింగ్ ఆఫీసర్ పి. ఎర్రయ్య మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సెల్‌ఫోన్లు, టెలివిజన్, సామాజిక మాధ్యమాల ప్రభావం విద్యార్థులపై పెరుగుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత, మంచి ప్రవర్తనను చిన్ననాటి నుంచే అలవర్చాలని తెలిపారు. అనంతరంరామ్ కీ ఫౌండేషన్ సీనియర్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కె. శ్రీకాంత్ మాట్లాడుతూ రామ్ కీ ఫౌండేషన్ అనేక రంగాల్లో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన, అర్హులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తున్నామని వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ కె. శ్రీనివాస రెడ్డి, శశిధర్, మహిళా కోఆర్డినేటర్ శ్రీమతి రాజేశ్వరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



యలమంచిలి మున్సిపాలిటీపై వికసించిన కూటమి జెండా





విజేతలకు ఘనంగా సత్కరించిన ప్రగడ నాగేశ్వరరావు

యలమంచిలి పెన్ సత్తా నవంబర్ 4: మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించింది. ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన పిల్లా రమాకుమారిని, అలాగే కూటమి తరఫున విజయం సాధించిన కౌన్సిలర్లను ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు అచ్యుతాపురంలోని అభిరామ్ హోటల్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి కి, నూతన కౌన్సిలర్లకు సాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ యలమంచిలి మున్సిపల్ ప్రజలు కూటమి ప్రభుత్వంపై, మన నాయకత్వంపై ఉంచిన నమ్మకానికి ఈ విజయం నిదర్శనం. నిరంతరం ప్రజల్లో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించారు. పట్టణాభివృద్ధే ధ్యేయంగా నూతన చైర్‌పర్సన్, కౌన్సిలర్లు పనిచేయాలి. యలమంచిలి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తరఫున, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి మాట్లాడుతూ నాపై నమ్మకంతో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించిన కూటమి పెద్దలకు, నన్ను గెలిపించిన యలమంచిలి పట్టణ ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రగడ నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో, కౌన్సిలర్లందరి సహకారంతో యలమంచిలి మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి శాయశక్తులా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేతలకు శు

పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు అంబేద్కర్

డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల సామగ్రి పంపిణీపై సమీక్ష.. పోలింగ్ సిబ్బందికి పలు సూచనలు

రంపచోడవరం పెన్ సత్తా నవంబర్ 4:.:పోలవరం జిల్లాలో నవంబర్ 5వ తేదీన నిర్వహించనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఏర్పాట్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ ఐజీ బి.ఆర్. అంబేద్కర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె. దినేష్ కుమార్, జిల్లా ఎస్పీ కె. చక్రవర్తితో కలిసి సందర్శించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సామగ్రి పంపిణీ, పోలింగ్ సిబ్బంది కేటాయింపులు, రవాణా సదుపాయాలు, పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని తరలించే ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రతి పోలింగ్ బృందానికి కేటాయించిన ఎన్నికల సామగ్రిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అందజేయాలని, పంపిణీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం పోలింగ్ సామగ్రితో తమకు కేటాయించిన కేంద్రాలకు బయలుదేరుతున్న సిబ్బందితో మాట్లాడి ఎన్నికల విధుల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకుని, అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసుకోవాలని తెలిపారు. నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా అధికారులు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సాధారణ పరిశీలకులు బి.ఆర్. అంబేద్కర్ సూచించారు.

వరద నీరు వెళ్లేలాగా జేసీబీ లతో డ్రైన్లను తొలగిస్తున మునిసిపల్ కమిషనర్.



తాడేపల్లిగూడెం పెన్ సత్తా నవంబర్ 4:తాడేపల్లిగూడెం జలమయం. అవ్వటం తో తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం పట్టణంలో ఏ వీధి చూసిన ఏ రోడ్డు చూసినా వర్షం నీటితో నిండిపోయి దర్శనమిస్తున్నాయి.
డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం తో వర్షం నీరు ముందుకు ప్రవహించకుండా ఎక్కడికక్కడే నిలిచిపోయింది.డ్రైనేజీలు పొంగి ప్రవహించి రోడ్లన్నీ మునిగిపోతున్నాయని మునిసిపల్ కమిషనర్ ఎమ్ యేసుబాబు దగ్గర ఉండి జెట్ కట్ లో పేద డ్రైన్లను జేసీబీ తో తూరలు తొలగించి వరద నీరు వెళ్లేలాగా ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి పరిశీలిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం. ఏసుబాబు సిబ్బందిని వెంటపెట్టుకుని ఎక్కడికి అక్కడ నీరు లాగేలా జెసిబి లతో తవ్విస్తున్నారు. అయినప్పటికీ నీరు లాగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సర్వం సిద్ధం

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది



వై. రామవరం, పెన్ సత్తా నవంబర్ 4: రెండవ సాధారణకు ఎన్నికలకు సంబంధించి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని ఆరో తెలిపారు. మండలంలో 13 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయడం జరిగిందని పీఓ ఏపిఓ, ఓ పి ఓ లు ఎన్నికల మెటీరియల్ తో ఆయాబూత్ లకు చేరుకున్నారని తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వోలు శ్రీరాములు దొర, బాపన్న దొర, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

రూట్ ఆఫీసర్స్ సమావేశంలో కమిషనర్ రాహుల్ మీనా



రాజమహేంద్రవరం, పెన్ సత్తా నవంబర్ 4:.రానున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో నగర పాలక ఎన్నికలు జరగనున్న క్రమంలో బ్యాలెట్ బాక్స్ లను సురక్షితంగా స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచే వరకు బాధ్యతగా విధులు నిర్వహించాలని కమిషనర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. రానున్న మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో నగర పాలక సంస్థ కార్యాలయంలోనీ పీజీఆర్ఎస్ హాల్ నందు రూట్ ఆఫీసర్స్ , ఎమినిటీ సెక్రటరీలతో బుధవారం సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక పరిధిలోని 72 వార్డులలో గల 494 పోలింగ్ స్టేషన్ల నందు 4,63,322 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు తాగునీరు, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్, లైటింగ్, టాయిలెట్స్ తదితర వసతులు ఉండాలన్నారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా బారికేడింగ్ పటిష్టంగా ఉండాలన్నారు. విభిన్న ప్రతిభావంతులు వంద శాతం ఓటు హక్కును వినియోగించుకొనేలా పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపు, వీల్ చైర్స్‌తో పాటుగా సహాయకులను అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్న విషయం గుర్తించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వీడియో కవరేజ్, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్లకు బస్సులు సులువుగా వెళ్లేలా రహదారులు సౌకర్యంగా ఉన్నదీ లేనిదీ తనిఖీ చేసుకుని రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో ప్రిసైడింగ్ ఆఫీసర్ (పి.ఓ.)., అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఏ.పి.ఓ) రాత్రి సమయంలో వారికి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేయించాలన్నారు. ఒకే భవనం నందు రెండు లేదా అంతకన్నా ఎక్కువ పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లయితే.. ఓటర్లకు గందరగోళానికి గురికాకుండా సహాయార్థం ఒక హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసుకోవా లన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో కూడా మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ ప్రణాళికాబద్ధంగా జరగాలన్నారు. ఎలక్షన్ మెటీరియల్ తీసుకున్న అనంతరం నిర్దేశించిన చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ తనిఖీ చేసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ పూర్తైన అనంతరం మరలా బ్యాలెట్ బాక్స్ లను, పోలింగ్ స్టాఫ్ ను నిర్దేశిత మ్యాప్ ప్రకారం తీసుకువచ్చి.. బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరచాలన్నారు. సంబంధిత రూట్ లో ఉన్న ప్రతి పోలింగ్ స్టాఫ్ అందరు బస్సు ఎక్కిన తరువాత మాత్రమే బస్సులు బయలు దేరాలని ఆదేశించారు. రూట్ అధికారులు వారికి నిర్దేశించిన పోలింగ్ స్టేషన్లలోని ఆర్.ఓ ల సమన్వయంతో ఈ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ పి.వి.రా మలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంక టరమణ, సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, రెవిన్యూ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు, మేనేజర్ అబ్దుల్ మలిక్, రూట్ ఆఫీసర్స్, ఎమినిటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

అగ్నివీర్‌లకు కేంద్రం గుడ్‌న్యూస్

న్యూఢిల్లీ: అగ్నివీర్‌లకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. అగ్నిపథ్ పథకంలో భాగంగా నాలుగేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న తర్వాత బయటకు వెళ్లాల్సిన 75 శాతం మంది అగ్నివీర్‌లకు మరో రెండేళ్లపాటు సాయుధ దళాల్లో సేవలందించే అవకాశం కల్పించింది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. అనంతరం చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి ఈ వివరాలను వెల్లడించారు.



75 శాతం మందికి రెండేళ్ల పొడిగింపు

2022 జూన్ 14న కేంద్ర ప్రభుత్వం అగ్నిపథ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానం ప్రకారం ఎంపికైన అగ్నివీర్‌లు నాలుగేళ్లపాటు సైన్యంలో సేవలందించాలి. అనంతరం ప్రతిభ ఆధారంగా 25 శాతం మందిని రెగ్యులర్ సాయుధ దళాల్లోకి తీసుకోవాలని తొలుత నిర్ణయించారు. మిగిలిన 75 శాతం మంది సేవల నుంచి వైదొలగాల్సి ఉండేది. అయితే నాలుగేళ్ల పాటు అగ్నివీర్‌ల పనితీరును సమీక్షించిన తర్వాత సానుకూల ఫలితాలు రావడంతో కేంద్రం ఈ విధానంలో మార్పులు చేసింది. మిగిలిన 75 శాతం మందికి అదనంగా రెండేళ్లపాటు సేవలందించే అవకాశం కల్పించాలని నిర్ణయించింది.

ఆ తర్వాత రెగ్యులర్ సర్వీసులోకి..

రెండేళ్ల అదనపు సేవా కాలం పూర్తయిన తర్వాత సాయుధ దళాల్లో కొనసాగేందుకు ఆసక్తి చూపే అగ్నివీర్‌లను నిర్దిష్ట ఎంపిక ప్రమాణాల ఆధారంగా రెగ్యులర్ సర్వీసులోకి తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియలో అభ్యర్థుల అర్హత, పనితీరు, నిర్దేశిత ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదనపు రెండేళ్ల సేవా కాలంలో గతంలో కంటే అధిక వేతనం కూడా అందించనున్నారు. ఈ నిర్ణయంతో అగ్నివీర్‌లకు సైన్యంలో కొనసాగేందుకు మరింత అవకాశం లభించనుంది.

నాలుగేళ్ల క్రితం ప్రారంభమైన పథకం

దేశ రక్షణ దళాల్లో యువతకు అవకాశం కల్పించడం, సైన్యంలో యువశక్తిని పెంచడం లక్ష్యంగా కేంద్రం అగ్నిపథ్ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకంపై ప్రారంభం నుంచి పలు విమర్శలు వ్యక్తమయ్యాయి. ముఖ్యంగా నాలుగేళ్ల స్వల్ప సేవా కాలం తర్వాత 75 శాతం మంది బయటకు వెళ్లాల్సి రావడంపై అభ్యంతరాలు వచ్చాయి. వారికి భవిష్యత్తులో ఉద్యోగ భద్రతపై ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజా నిర్ణయం అగ్నివీర్‌లకు అదనపు అవకాశాలను కల్పించనుంది.

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

మరోవైపు కేంద్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. చిన్నారులపై లైంగిక వేధింపులు, అత్యాచారాలకు సంబంధించిన కేసులను వేగంగా పరిష్కరించేందుకు దేశవ్యాప్తంగా 850 ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక కోర్టులను కొనసాగించడం, బలోపేతం చేయడంపై నిర్ణయం తీసుకుంది. మహిళలు, చిన్నారులపై నేరాలకు సంబంధించిన కేసుల విచారణను వేగవంతం చేయడమే దీని లక్ష్యం.

ఇంధన నిల్వకు రూ.14,500 కోట్లు

పునరుత్పాదక ఇంధన రంగాన్ని బలోపేతం చేసేందుకు 92 గిగావాట్ అవర్ (+ఔష్ఠ) సామర్థ్యంతో గ్రిడ్ స్థాయి ఇంధన నిల్వ వ్యవస్థల అభివృద్ధికి రూ.14,500 కోట్ల వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యానికి ఈ నిర్ణయం తోడ్పడనుంది.

కీలక ఖనిజాల ప్రాసెసింగ్‌కు ప్రోత్సాహం

సెమీకండక్టర్లు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్స్, రక్షణ పరికరాల తయారీ రంగాలకు అవసరమైన కీలక ఖనిజాల ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించేందుకు రూ.2,814 కోట్లతో ప్రత్యేక పథకానికి కేంద్రం ఆమోదం తెలిపింది. లిథియం, నికెల్ వంటి ఖనిజాల ప్రాసెసింగ్‌తో పాటు ముడి పదార్థాల సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం ఈ పథకం లక్ష్యం.

మోదీని ఐదు నిమిషాల్లోనే ఎండగడతా!

సంగ్రూర్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియంత్రణలో పనిచేస్తున్నారని ఆరోపించారు. తనతో ముఖాముఖి చర్చకు వస్తే ఐదు నిమిషాల్లోనే మోదీని దేశద్రోహిగా నిరూపిస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోదీతో చర్చకు సిద్ధమని, అందుకు మధ్యవర్తిగా ఎవరినైనా నియమించుకోవచ్చని సవాల్ విసిరారు. అయితే పార్లమెంటులో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా మైక్ కట్ చేస్తున్నారని ఆరోపించారు. పంజాబ్‌లోని సంగ్రూర్‌లో నిర్వహించిన 'ఇన్సాఫ్ ర్యాలీ'లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.



ఏడాదిలోపే ప్రభుత్వం కూలుతుంది

కేంద్ర హోంమంత్రి అమిత్ షాపైనా రాహుల్ విమర్శలు చేశారు. దేశంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు మూడేళ్ల గడువు విధించిన అమిత్ షా అప్పటికి ఆ పదవిలో ఉంటారో లేదోనని ఎద్దేవా చేశారు. తన అంచనా ప్రకారం ఏడాదిలోపే కేంద్ర ప్రభుత్వం కూలిపోతుందని జోస్యం చెప్పారు. గుజరాత్‌లోని అదానీ పోర్టులో గతంలో పట్టుబడిన వేల కిలోల మాదకద్రవ్యాలు, హెరాయిన్ సంగతేంటని ప్రశ్నించారు. వాటిపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

డ్రగ్స్ నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం

పంజాబ్‌లో మాదకద్రవ్యాల సమస్యను నిర్మూలిస్తామని అధికారంలోకి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోయిందని రాహుల్ విమర్శించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాంతం నుంచైనా డ్రగ్స్‌ను పూర్తిగా తొలగించగలిగారా? అని ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించే సామర్థ్యం ఆప్ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. తాను గతంలోనే పంజాబ్‌లో డ్రగ్స్ సమస్య తీవ్రంగా ఉందని హెచ్చరించినప్పుడు, ప్రతిపక్ష పార్టీలు తన వ్యాఖ్యలను తప్పుబట్టాయని గుర్తుచేశారు.

అదానీ పోర్టులో డ్రగ్స్ ఏమయ్యాయి?

దేశంలో శాంతిభద్రతల గురించి మాట్లాడే ముందు మణిపుర్‌లో నెలకొన్న పరిస్థితులపై కేంద్రం సమాధానం చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. జైళ్లలో ఉన్న గ్యాంగ్‌స్టర్లకు రాజకీయ అండదండలు లభిస్తున్నాయని ఆరోపించారు. అమిత్ షా గ్యాంగ్‌స్టర్లను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. డ్రగ్స్ అక్రమ రవాణా, శాంతిభద్రతల సమస్యలపై కేంద్రం సమాధానం చెప్పాలని నిలదీశారు.

పంజాబ్‌కు కావాల్సింది ప్రజా ప్రభుత్వం

పంజాబ్‌లో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని రాహుల్ అన్నారు. ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా హత్య తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేయాలనుకునే వారిని బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం, చివరకు హత్యలు చేయడం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతోందని ఆరోపించారు. పంజాబ్ ప్రజలకు తమ కోసం పనిచేసే ప్రభుత్వం కావాలని, ఢిల్లీ నుంచి నడిచే ప్రభుత్వం కాదని ఆప్ పాలనను విమర్శించారు. యువతకు ఉద్యోగాలు కల్పించడం, రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడం కాంగ్రెస్‌తోనే సాధ్యమని పేర్కొంటూ పచ్చే ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించాలని రాహుల్ పిలుపునిచ్చారు.

కొరియాలో మళ్లీ ఖాకీ వార్!

కొరియా: ఆంధ్రప్రదేశ్--ఒడిశా సరిహద్దులోని వివాదాస్పద కొరియా గ్రామాల్లో మరోసారి ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. గంజాయిభద్ర పంచాయతీ పరిధిలోని నేరళ్లవలస, దొరలతాడివలస, నేలవలస గ్రామాల్లో ఆధిపత్య పోరు మళ్లీ రాజుకుంది. నేరళ్లవలసకు నవంబర్ నెల రేషన్ బియ్యం పంపిణీ చేసేందుకు సోమవారం రాత్రి వెళ్లిన జీసీసీ వాహనాన్ని ఒడిశా పోలీసులు అడ్డుకోవడంతో వివాదం మొదలైంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న సరిహద్దు వివాదానికి తోడు స్థానిక ఎన్నికల వ్యవహారం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది.



రేషన్ వాహనం అడ్డుకోవడంతో ఆగ్రహం

తమకు అందాల్సిన రేషన్ బియ్యం సరఫరాను అడ్డుకోవడంపై స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నేరళ్లవలసలోని ఒడిశా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఔట్‌పోస్టు వద్దకు చేరుకుని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. బారికేడ్లు తొలగించాలని, అక్కడ ఏర్పాటు చేసిన టెంట్‌ను తీసివేయాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అదనపు పోలీసు బలగాలు గ్రామానికి చేరుకున్నాయి. ఇదే సమయంలో ఒడిశాకు చెందిన రాజకీయ నాయకులు, వారి అనుచరులు సుమారు 60 మంది అక్కడికి వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఒడిశా ప్రభుత్వ తీరును ప్రశ్నించిన కొందరు గిరిజనులపై వారు దాడికి పాల్పడ్డారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. తమను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ప్రశాంతంగా జీవించే పరిస్థితి కల్పించాలని వారు కోరుతున్నారు.

ఓటు హక్కుపై ఒత్తిళ్లు?

ఏపీలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఓటు వేయవద్దంటూ ఒడిశా అధికారులు, రాజకీయ నాయకులు ఒత్తిడి తెస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓటు హక్కు వినియోగించుకోకుండా అడ్డుకునేందుకు గ్రామానికి వచ్చి హెచ్చరికలు జారీ చేస్తున్నారని చెబుతున్నారు. తమకు రెండు రాష్ట్రాలతోనూ అనుబంధం ఉందని, రెండు రాష్ట్రాల ఎన్నికల్లోనూ ఓటు హక్కును వినియోగించుకుంటామని స్థానికులు స్పష్టం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఒత్తిళ్లకు నిరసనగా కొందరు ఒడిశాకు చెందిన ఆధార్, రేషన్ కార్డులను అధికారుల ఎదుట పడేసినట్లు సమాచారం.

21 గ్రామాల్లో ఎన్నికల ఏర్పాట్లు

కొరియా పరిధిలోని 21 గ్రామాల్లో ఐదు ఎంపీటీసీ స్థానాలకు ఏపీ అధికారులు ఐదు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో మొత్తం 2,883 మంది ఓటర్లు ఉండగా, 20 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో నెలకొన్న ఉద్రిక్తతలు ఎన్నికల నిర్వహణపై ప్రభావం చూపుతాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ఒడిశా వైఖరి మరోలా..

మరోవైపు కొరియా ప్రజలు ఈ ఎన్నికలను వ్యతిరేకిస్తున్నారని ఒడిశా రెవెన్యూ మంత్రి సురేశ్ పూజారి తెలిపారు. ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకమై కొరియాను కాపాడాలని అఖిలపక్ష సమావేశంలో నిర్ణయించినట్లు వెల్లడించారు. తుపాను సమయంలో ఒడిశా ప్రభుత్వ యంత్రాంగం కొరియా ప్రజలకు అండగా నిలిచిందని, ఈ విషయాన్ని స్థానికులు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఏపీ నుంచి వచ్చిన బియ్యం వాహనాన్ని స్థానిక ప్రజలే వెనక్కి పంపించారని ఆయన చెప్పుకొచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, ఎనిమిది ప్లాటూన్ల పోలీసు బలగాలను మోహరించామని మంత్రి వెల్లడించారు. ఏపీ పరిపాలనా అధికారులను కూడా వెనక్కి పంపించినట్లు తెలిపారు. గత ఎన్నికల్లో కొరియా పరిధిలోనే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఈసారి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వైపు వాటిని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు తమ యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని సురేశ్ పూజారి వెల్లడించారు. రేషన్ బియ్యం సరఫరా నుంచి మొదలైన వివాదం ఇప్పుడు ఓటు హక్కు, పోలీసుల మోహరింపు, రాజకీయ జోక్యం వరకు చేరడంతో కొరియా గ్రామాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు చర్చల ద్వారా సమస్యను పరిష్కరించి గిరిజనుల హక్కులకు భరోసా కల్పించాల్సిన అవసరం కనిపిస్తోంది.

సీఈసీ, ఈసీలకు జీవితకాల రక్షణపై సుప్రీం ప్రశ్నలు!

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఇతర ఎన్నికల కమిషనర్లకు అధికారిక విధుల నిర్వహణలో తీసుకున్న నిర్ణయాలపై కల్పించిన చట్టపరమైన రక్షణ ఇప్పుడు సుప్రీంకోర్టు పరిశీలనకు వచ్చింది. ఈ రక్షణకు సంబంధించి 2023 చట్టంలోని సెక్షన్ 16 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సుప్రీంకోర్టు స్పందించింది. ఈ అంశంపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జయమాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహనాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

ఏమిటీ సెక్షన్ 16?

ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకం, సేవా నిబంధనలు, పదవీకాలానికి సంబంధించిన 2023 చట్టంలో సెక్షన్ 16ను చేర్చారు. ఈ నిబంధన ప్రకారం ప్రస్తుతం పదవిలో ఉన్న లేదా గతంలో సీఈసీ, ఎన్నికల కమిషనర్లుగా పనిచేసిన వ్యక్తులు తమ అధికారిక విధుల నిర్వహణలో చేసిన పనులు, తీసుకున్న చర్యలు లేదా వెలిబుచ్చిన మాటలకు సంబంధించి వారిపై సివిల్, క్రిమినల్ కేసులను కోర్టులు స్వీకరించడానికి లేదా కొనసాగించడానికి వీలుండదు. అంటే పదవిలో ఉన్న సమయంలోనే కాకుండా పదవీ విరమణ తర్వాత కూడా అధికారిక విధులకు సంబంధించిన చర్యలపై ఈ రక్షణ వర్తిస్తుంది. ఈ నిబంధనను సంపూర్ణ మినహాయింపుగా పరిగణిస్తున్న పిటిషనర్ దాని పరిధిని ప్రశ్నించారు.

సదుద్దేశంతో చేసిన పనులకే రక్షణ ఉండాలి

ప్రముఖ సామాజిక కార్యకర్త, న్యాయవాది అరుణ్ కుమార్ అగర్వాల్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తరఫున న్యాయవాది నేహా రాఠీ వాదనలు వినిపించారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయడానికి, అనవసరమైన రాజకీయ ఒత్తిళ్లు, వేధింపులకు గురికాకుండా ఉండటానికి రక్షణ అవసరమేనని పిటిషనర్ అంగీకరించారు. అయితే ఆ రక్షణ పేరుతో అధికారులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా పూర్తిస్థాయి నిషేధం విధించడం సరికాదని వాదించారు. ఇతర రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారికి కల్పించే రక్షణలకు సైతం కొన్ని పరిమితులు ఉన్నాయని, ముఖ్యంగా సదుద్దేశంతో (గుడ్ ఫెయిత్) విధులు నిర్వర్తించిన సందర్భాలకే రక్షణ వర్తించే విధానం ఉండాలని పేర్కొన్నారు. కానీ సెక్షన్ 16లో అలాంటి పరిమితులు లేకపోవడం రాజ్యాంగ విరుద్ధమని అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార దుర్వినియోగం, అవినీతి లేదా చట్టవిరుద్ధమైన చర్యలకు కూడా ఈ నిబంధనను అడ్డుగా ఉపయోగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఓటర్ల జాబితా సవరణపైనా అభ్యంతరాలు

ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కూడా పిటిషనర్ ప్రస్తావించారు. ఈ ప్రక్రియలో ఉపయోగిస్తున్న సాఫ్ట్‌వేర్ భద్రత, విశ్వసనీయత, పనితీరుపై ఇద్దరు ఎన్నికల కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు మీడియాలో వచ్చిన కథనాలను ఉదహరించారు. ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత, సాంకేతిక వ్యవస్థల విశ్వసనీయత ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఏవైనా అవకతవకలు జరిగినప్పుడు బాధిత ఓటర్లు, అభ్యర్థులు న్యాయపరమైన పరిష్కారం కోరే అవకాశం ఉండాలని పిటిషనర్ వాదించారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడటం ఎంత ముఖ్యమో, దాని అధికారుల నిర్ణయాలకు జవాబుదారీతనం ఉండటం కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు.

భూమిపైకి నాసా టెలిస్కోప్.. భారత్‌కూ ముప్పు!

వాషింగ్టన్: అంతరిక్ష రహస్యాలను ఛేదించడంలో దాదాపు 22 ఏళ్లపాటు సేవలందించిన నాసా 'నీల్ గెహ్రెల్స్ స్విఫ్ట్ అబ్జర్వేటరీ' భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించనుంది. నవంబర్ 4న ఈ ప్రక్రియ జరిగే అవకాశం ఉందని నాసా, అమెరికా అంతరిక్ష దళం అంచనా వేస్తున్నాయి. టెలిస్కోప్‌లోని అధిక భాగం వాతావరణంలోనే కాలిపోయే అవకాశముున్నప్పటికీ, కొన్ని భాగాలు శకలాల రూపంలో భూమిని చేరవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ శకలాలు పడే అవకాశం ఉన్న విస్తృత ప్రాంతంలో దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు కూడా ఉన్నాయి. అయితే, కచ్చితంగా ఎక్కడ పడతాయో ముందుగానే చెప్పడం సాధ్యం కాదని నాసా స్పష్టం చేసింది.

22 ఏళ్ల అద్భుత ప్రయాణం

2004 నవంబర్ 20న ప్రయోగించిన స్విఫ్ట్ అబ్జర్వేటరీని తొలుత రెండేళ్ల ప్రాథమిక సేవల కోసం రూపొందించారు. అయితే, అంచనాలకు మించి రెండు దశాబ్దాలకుపైగా పనిచేసింది. విశ్వంలో అత్యంత శక్తిమంతమైన పేలుళ్లుగా భావించే గామా కిరణాల విస్ఫోటనాలను గుర్తించి అధ్యయనం చేయడం దీని ప్రధాన లక్ష్యం. ఈ కాలంలో 2,000కు పైగా గామా కిరణాల విస్ఫోటనాలను పరిశీలించింది. సూపర్‌నోవాలు, బ్లాక్‌హోల్స్, ఇతర ఖగోళ వస్తువులపై పరిశోధనలకు విలువైన సమాచారాన్ని అందించింది.

కక్ష్య నుంచి కిందికి..

సూర్యుడిపై పెరిగిన కార్యకలాపాల ప్రభావంతో భూమి ఎగువ వాతావరణం విస్తరించింది. దీంతో తక్కువ భూ కక్ష్యలో పరిభ్రమిస్తున్న స్విఫ్ట్‌పై వాతావరణ ఘర్షణ పెరిగి, దాని వేగం తగ్గుతూ క్రమంగా కక్ష్య దిగువకు చేరింది. టెలిస్కోప్ కక్ష్యను పెంచి మరికొంతకాలం సేవలు అందించేలా చేసేందుకు నాసా ప్రయత్నించింది. ఇందుకోసం 'లింక్' అనే రోబోటిక్ అంతరిక్ష నౌకను పంపించింది. అయితే, ఆ నౌకలో తలెత్తిన నియంత్రణ సమస్యల కారణంగా టెలిస్కోప్‌ను పై కక్ష్యకు చేర్చే ప్రయత్నం విఫలమైంది. దీంతో స్విఫ్ట్ సేవలకు ముగింపు పలికి, భూమి వైపు దాని ప్రయాణాన్ని పర్యవేక్షిస్తున్నారు.

దక్షిణ భారత్ పరిధిలోకి శకలాల మార్గం

నాసా అంచనాల ప్రకారం.. స్విఫ్ట్ కక్ష్య పంపు కారణంగా దాని శకలాలు భూమధ్యరేఖకు ఉత్తర, దక్షిణ దిశల్లో 20.6 డిగ్రీల అక్షాంశాల మధ్య ఎక్కడైనా పడే అవకాశం ఉంది. ఈ విస్తృత పరిధిలో దక్షిణ భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు కూడా ఉన్నాయి. అయితే, ఈ ప్రాంతం మొత్తం శకలాలు పడే మార్గమని అర్థం కాదు. టెలిస్కోప్ వాతావరణంలోకి ప్రవేశించే సమయం, ఆ సమయంలో దాని స్థానం ఆధారంగా శకలాలు పడే ప్రదేశం మారుతుంది. అందువల్ల నిర్దిష్ట ప్రాంతాన్ని ఇప్పుడే గుర్తించడం సాధ్యం కాదు.

ముప్పు చాలా తక్కువే!

టెలిస్కోప్ బరువు సుమారు 1.5 టన్నులు. వాతావరణంలోకి ప్రవేశించే సమయంలో అధిక భాగం కాలిపోతుందని, కొన్ని భాగాలు మాత్రమే భూమిని చేరే అవకాశం ఉందని నాసా అంచనా వేసింది. భూమిపై ఎవరికైనా హాని కలిగే ప్రమాదం సుమారు 2,100 మందిలో ఒకరికి మాత్రమే ఉంటుందని పేర్కొంది. శకలాలు సముద్రంలో లేదా జనావాసాలు లేని ప్రాంతాల్లో పడే అవకాశమే ఎక్కువగా ఉందని భావిస్తున్నారు. ఈ ప్రక్రియను నాసా, అమెరికా అంతరిక్ష దళం నిరంతరం పర్యవేక్షిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా అంచనాలను సవీకరిస్తున్నాయి.

రూ.600కే 1,000 కి.మీ. ఈవీ ప్రయాణం!

ముంబై: ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రతిపాదన చేశారు. రాత్రి వేళల్లో ఈవీ ఛార్జింగ్‌కు యూనిట్ విద్యుత్ ధరను రూ.3గా, పగటిపూట రూ.5గా నిర్ణయించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రికి సూచించినట్లు వెల్లడించారు. ఈ విధానం అమల్లోకి వస్తే 1,000 కిలోమీటర్ల ప్రయాణానికి ఎలక్ట్రిక్ కారుకు కేవలం రూ.600 మాత్రమే విద్యుత్ ఖర్చవుతుందని వివరించారు. ముంబైలో జరిగిన 'కేపీఎంజీ ఎన్‌రిచ్ 2026' కార్యక్రమంలో ఆయన ఈ ప్రతిపాదనను ప్రస్తావించారు.

టైమ్ ఆఫ్ డే టారిఫ్ విధానం

పగటిపూట సౌర విద్యుత్ లభ్యతను వినియోగించుకుంటూ, రాత్రి వేళల్లో తక్కువ ధరకు విద్యుత్ అందించడం ద్వారా ఈవీ ఛార్జింగ్‌ను ప్రోత్సహించవచ్చని గడ్కరీ అభిప్రాయపడ్డారు. విద్యుత్ వినియోగాన్ని సమతుల్యం చేయడంతో పాటు వాహనదారులకు నిర్వహణ ఖర్చు తగ్గుతుందని పేర్కొన్నారు. రాత్రిపూట ఇళ్ల వద్ద లేదా ఛార్జింగ్ కేంద్రాల్లో వాహనాలను తక్కువ ధరకు ఛార్జ్ చేసుకునే అవకాశం కల్పిస్తే పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ఈవీల వైపు ప్రజలు మొగ్గు చూపుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఇది ప్రస్తుతం ప్రతిపాదన మాత్రమే. అమలు తేదీ, తుది విద్యుత్ టారిఫ్‌పై ఇంకా నిర్ణయం వెలువడలేదు. ఒక యూనిట్ విద్యుత్‌తో ఐదు కిలోమీటర్లు ప్రయాణించే సామర్థ్యం ఉన్న ఎలక్ట్రిక్ కారు 1,000 కిలోమీటర్లకు 200 యూనిట్ల విద్యుత్ వినియోగిస్తుంది. రాత్రిపూట యూనిట్‌కు రూ.3 చొప్పున లెక్కిస్తే మొత్తం ఖర్చు రూ.600 అవుతుంది.

ఎలా గెలవాలో చెప్పారు...జగన్ కంగ్రాట్స్ !



ఏపీలో చంద్రబాబు జగన్ ల మధ్య ఉన్నది కేవలం రాజకీయ వైరం అని ఎవరూ అనుకోరు. అది వ్యక్తిగత స్థాయిలో కూడా ఉందని భావించే వారూ నమ్మే వారూ ఉన్నారు. దానికి ఉదాహరణలు కూడా ఉన్నాయని చెబుతారు. ఈ ఇద్దరూ ఎక్కడా నేరుగా కలసిన సందర్భాలు లేవు, ఎవరు సీఎం గా ఉన్నా రెండవవారు ముఖం చాటేసే వైఖరినే ప్రదర్శిస్తూ వచ్చారు. అయితే సోషల్ మీడియా ద్వారా ఒకరి పుట్టిన రోజుకు మరొకరు శు భాకాంక్షలు మాత్రం చెప్పుకుంటారు. అంతవరకే అది. అలాంటిది నేరుగా చంద్రబాబుకు జగన్ కంగ్రాట్స్ చెబుతూ ట్వీట్ చేశారు అంటే అందులో చాలానే మ్యాటర్ ఉండాలిగా. అందుకే అంతా దాని గురించే విశ్లేషిస్తున్నారు.

జగన్ ఏమన్నారంటే :

కంగ్రాట్స్ చంద్రబాబు గారూ అంటూ ఏపీలో అర్బన్ బాడీస్ ఎన్నికల్లో సక్సెస్ తరువాత జగన్ ట్వీట్ చేశారు. ఇది అందరినీ ఆకట్టుకుంది. బాబు గెలుపుకి ఆయన అసలైన రాజకీయ ప్రత్యర్ధి జగన్ ఎలా కంగ్రాట్స్ చెబుతారు అని అని ఆలోచించేవారే ఎక్కువ. మరి ఆ కంగ్రాట్స్ వెనకనే ఎన్నో సెటైర్లు ఎన్నో కామెంట్స్ దట్టించి మరీ జగన్ వదిలారు. అదే ఇపుడు రాజకీయంగా వైరల్ అవుతోంది. చంద్రబాబుని ని ఒక టీం గా జగన్ చేశారు. ఆ టీం లో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉంది, అలాగే పోలీసు యంత్రాంగం ఉంది. అలా టీం చంద్రబాబుకు జగన్ కంగ్రాట్స్ చెప్పారన్న మాట. ఇది సెటైరికల్ గా గట్టిగా గుచ్చుకోవాలని అలాగే చర్చ సాగాలనే జగన్ ఈ ట్వీట్ వేశారు అని అంటున్నారు.


చాన్స్ ఇవ్వలేదు :

అంతే కాదు ఎన్నికల్లో ఎలా గెలవాలో అన్నది బాబు అండ్ టీం క్లారిటీగా తెలియచెప్పింది అని జగన్ కామెంట్స్ చేశారు. అందులోనూ ప్రతిపక్షానికి పోటీ చేసేందుకు కనీసం అవకాశం ఇవ్వకుండా ఎలా చేయవచ్చు ప్రతీ దశలోనూ చూపించారు అని కూడా కామెంట్స్ చేశారు. నామినేషన్ల దాఖలు దశ నుంచి హైజాక్ చేస్తూ వచ్చారని, స్క్రూటినీ, విత్ డ్రాయల్, పోలింగ్ ఏజెంట్లను బయటకు పంపించడం, రిగ్గింగ్ చేసుకోవడం, పోల్ పర్సెంటేజ్ ని కూడా మానేజ్ చేయడం, కౌంటింగ్ హైజాక్ చేయడం ఇవన్నీ కూడా గెలుపు ఎలా సాధించాలో చేసి చూపించారని జగన్ తన కంగ్రాట్స్ మెసేజ్ లోనే హాట్ కామెంట్స్ గా చెప్పుకొచ్చారు అన్న మాట.

ఎలక్షన్ కానే కాదు :

అందువల్ల అర్బన్ బాడీస్ కి జరిగినవి ఎన్నికలు కానే కాదని సెలెక్షన్ మాత్రమే అని జగన్ తేల్చేశారు. ప్రజలు ఎవరూ ఎన్నుకోలేదని కూడా జగన్ అంటున్నారు. ఇలాంటివి చూసినపుడు ఎన్నికల సంస్కరణల అవసరం ఎంత ఉందో మరింతగా అర్ధం అవుతోంది అన్నట్లుగా జగన్ మాట్లాడారు. మొత్తానికి ఒక వైపు అర్బన్ బాడీస్ లో కూటమి విజయ పరంపర కొనసాగింది. వైసీపీ దారుణంగా ఓటమిని అందుకుంది. దీనికి జగన్ నుంచి వచ్చిన రియాక్షన్ ఇలా షాకింగ్ గానే ఉంది. ఓటమి ఎపుడూ బాధాకరంగానే ఉంటుంది. ప్రత్యర్ధి గెలుపుని కూడా తక్కువ చేసి చూడడం జరుగుతుంది. వైసీపీ విషయం తీసుకుంటే తమకు చాన్స్ ఇవ్వలేదని ఆరోపిస్తోంది. అదే సమయంలో ఏపీలో పారదర్శకంగానే ఎన్నికలు జరిగాయని అధికార పక్షం అంటోంది. ఈ రెండు కామెంట్స్ కి మధ్యలో ప్రేక్షకులు మాత్రం ప్రజలు. వారికి అన్నీ తెలుసు. ఎవరేమి మాట్లాడినా అందులో ఎంత మేరకు నిజం ఉంది అన్నది ఇంకా బాగా తెలుసు అంటున్నారు.

ఏపీలో మరో ఎన్నికల పోరు..!



ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసింది. కూటమి పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా విజయదుందుభి మోగించాయి. ఇక, ఈ పరంపరలో తాజాగా పరిషత్ ఎన్నికల పోలింగ్ కూడా వచ్చేసింది. ఇప్పటికే ప్రచారం కూడా పూర్తయిన ఈ ఎన్నికలు గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లోనూ కొన్ని చోట్ల ఏకగ్రీవాలు జరగ్గా.. మెజారిటీ ఎంపీటీసీ, జిల్లా పరిషత్ స్థానాల్లో కీలక పోరు సాగనుంది.తుఫాను నేపథ్యంలో ఎన్నికలను వాయిదా వేస్తారని.. బుధవారం ఉదయం వరకు ప్రచారం జరిగినా.. అలా ఏమీ లేదని ఎన్నికల సంఘం ప్రకటించింది. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు యథావిధిగా నిర్వహించనున్నట్లు తెలిపింది. తుపాను ప్రభావంతో పలు ప్రాంతాల్లో వరదలు, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా తుపాను ప్రభావం, వరదల పరిస్థితులు, పోలింగ్ నిర్వహణకు ఎదురవుతున్న ఇబ్బందులపై సమీక్షించారు. చాలా జిల్లాల్లో వరదలు తగ్గుముఖం పట్టాయని, ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు లేవని కలెక్టర్లు నివేదించారు. కలెక్టర్ల నివేదికలను పరిశీలించిన అనంతరం, పరిస్థితులు అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేయాలని పునేఠా అధికారులను ఆదేశించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు కొనసాగనున్నాయి.

ఇక్కడ మాత్రమే..

మురసు' తుఫాన్ ప్రభావంతో కొన్ని మండలాల్లో ఎంపీటీసీ, జిల్లాల్లో జిల్లాపరిషత్ ఎన్నికలను వాయిదా వేశారు. గుంటూరు జిల్లాలోని పెదనందిపాడు, కాకుమాను, ఫిరంగిపురం మండలాల్లో జరగాల్సిన ఎన్నికలు వాయిదా పడ్డాయి. అలానే బాపట్ల జిల్లా పరిధిలోని పరుచూరు సహా.. ఇతర మండలాల్లో పూర్తిగా ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఆయా ప్రాంతాల్లో వరద పోటు పెరగడంతో ఎన్నికల సామగ్రిని సైతం అధికారులు ఆయా ప్రాంతాలకు పంపించలేని పరిస్థితి నెలకొంది. దీంతో అక్కడ మాత్రమే ఎన్నికలను వాయిదా వేస్తూ.. నిర్ణయం తీసుకున్నారు.

నాన్నగారి ఆశయాలు నెరవేరుస్తా: రాధా ఫస్ట్ స్పీచ్



విజయవాడ కార్పొరేషన్ పరిధిలో జనసేన పార్టీ తరఫున మేయర్ అభ్యర్థిగా విజయం దక్కించుకున్న వంగవీటి రంగా వారసుడు వంగవీటి రాధాకృష్ణ.. తాజాగా మీడియా ముందుకు వచ్చారు. ఈ ఎన్నికల్లో విజయవాడలో 52 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. అయినప్పటికీ.. రాధాకు లక్షా 35 వేల ఓట్ల మెజారిటీ దక్కింది. వాస్తవానికి పోటీ కూడా తీవ్రంగానే సాగింది. ఇండిపెండెంట్ అభ్యర్థిగా దిగిన మాజీ ఐపీఎస్ ఏబీవీ గట్టి పోటీ ఇస్తారని అనుకున్నారు. ఇక వైసీపీ తరఫున మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి సైతం గట్టి పోటీనే ఇచ్చారు.

అయినప్పటికీ.. ప్రజలు మాత్రం రంగా వారసుడి వెంటే నిలిచినట్టు స్పష్టం అయింది. అదేసమయంలో కులాల కు, సామాజిక వర్గ పోరుకు భిన్నంగా కూడా ఈఎన్నికలు ప్రభావం చూపాయి. ఈ నేపథ్యంలో రాధా మీడియాతో మాట్లాడుతూ.. తన తండ్రి రంగా ఆశీస్సులతోనే ఈ విజయం దక్కిందని భావిస్తున్నట్టు తెలిపారు. కూటమి పార్టీల నాయకులు తనకు అన్ని విధాలా సహకారం అందించారని.. ప్రతి ఒక్కరూ సహకరించారని తెలిపారు. విజయవాడ నగరంతోనే తమ కుటుంబ రాజకీయాలు ప్రారంభమయ్యాయన్నారు.

తన తండ్రి, తాను కూడా విజయవాడ నగర ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నామన్న రాధా.. తండ్రి ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. అదేసమయంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో నగరాన్ని అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. ఈ విషయం ప్రజలదేనని వ్యాఖ్యానించారు. రంగా అభిమానులు, రాధా-రంగా మిత్రమండలి కూడా ఈ విజయానికి ఎంతో కృషి చేసినట్టు రాధా చెప్పారు. నగరంలో అనేక సమస్యలు ఉన్నాయని.. వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు.

సుదీర్ఘ విరామం..

రాధాకు సుదీర్ఘ విరామం తర్వాత.. ఈ విజయం దక్కడం గమనార్హం. 2004లో తొలిసారి విజయవాడ తూర్పు నుంచి ఆయన పోటీ చేసి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ తర్వాత.. పలు పార్టీలు మారి పోటీ చేసినా ఆయన విజయం దక్కించుకోలేదు. గత ఎన్నికల్లో అసలు టికెట్ కూడా దక్కలేదు. ఇక, తాజాగా జనసేన తీర్థం పుచ్చుకుని కూటమి తరఫున మేయర్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం దక్కించుకోవడంతో రంగా అభిమానులు.. పాతతరం నాయకులు కూడా రాధాను అభినందిస్తున్నారు.

రాప్తాడు నిందితుడిపై కాల్పుల కేసులో కీలక పరిణామం



అనంతపురం జిల్లా రాప్తాడులో నిందితుడు ఓ బాలికపై చేసిన దారుణ దాడికి యావత్ భారత్ కలకలం చెందింది. ప్రస్తుతం బాలిక బెంగళూరులో చికిత్స పొందుతోంది. ఇక రాప్తాడు నిందితుడిని అదవుల్లో పోలీసులు కాల్పులు జరపడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతడి కాలును తీసేయాల్సి వచ్చింది. అయితే అత్యంత నాటకీయ పరిణామాల మధ్య సాగిన ఈ వ్యవహారంపై హైకోర్టులో పిటీషన్ దాఖలైంది.పోలీసులు నిందితుడిపై జరిపిన కాల్పులపై ఏపీ హైకోర్టులో ఓ న్యాయవాది పిటీషన్ దాఖలు చేయడంతో సంచలనమైంది. అతడిని ఆస్పత్రిలోకి ఈడ్చుకెళ్లిన వ్యవహారంపై స్వతంత్ర విచారణ జరిపించాలని కోరారు. నిందితుడిపై ఆరు రౌండ్ల కాల్పులు జరపాల్సిన అవసరం ఏంటి? కాల్పుల సమయంలో నెలకొన్న పరిస్థితులు ఏమిటో తెలియజేయాలని పిటీషన్ లో పేర్కొన్నారు. నిందితుడి కాళ్లకు బుల్లెట్ గాయాలతోపాటు ముఖంపై కూడా గాయాలు కావడంపై ఆరాతీసింది. అవి ఎలా ఏర్పడ్డాయి? వాటికి కాల్పులతో సంబంధం ఉందా? అటవీ ప్రాంతంలో పడిపోవడం వల్లే గాయాలయ్యాయన్న పోలీసుల వివరణలో వాస్తవమెంత అనే అంశాలను వైద్య, ఫోరెన్సిక్ ఆధారాలతో నిర్ధారించాలని కోరారు.గాయపడిన వ్యక్తిని తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఆస్పత్రిలోకి ఈడ్చుకెళ్లడం వల్ల అతడి గాయాలు మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉందని.. వీటిపై విచారణ జరపాలని పిటీషన్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు.

అనంతపురం జిల్లా రాప్తాడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బాలికపై ఎలక్ట్రిక్ రంపంతో విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. అడ్డువచ్చిన మరో విద్యార్థినిపై దాడికి పాల్పడిన విషయం తెలిసిందే.. తీవ్రంగా గాయపడిన బాలిక ప్రస్తుతం బెంగళూరు మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.ఈ వ్యవహారం హైకోర్టు కు ఎక్కడం.. నిందితుడి కాల్పులపై న్యాయవాది పలు ప్రశ్నలు లేవనెత్తడంతో ఈ వ్యవహారం మరింత చర్చనీయాంశమైంది.

పాపం షర్మిల.. ఇంత హర్ట్ అవుతారనుకోలేదా ..?



ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు.. వైఎస్ షర్మిల తాజాగా జరిగిన స్థానిక ఎన్నికల విషయంలో తీవ్రంగానే హర్ట్ అయి నట్టు ఉన్నారు. కాంగ్రెస్ తరఫున అభ్యర్థులు పోటీ చేసినా.. ఒకటి రెండు చోట్ల కూడా.. గెలుపు గుర్రం ఎక్కుతారని అనుకున్నా.. అందరూ చతికిల పడ్డారు. కనీసం పోటీ కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ఒకచోట మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి 240 ఓట్లు తెచ్చుకున్నారు. మరో చోట 20 నుంచి 50 ఓట్ల మధ్య మాత్రమే దక్కాయి. ఈ పరిణామాలు సహజంగానే జీర్ణించుకోలేక పోయారు షర్మిల.

దీంతో కూటమి సర్కారుపై తీవ్రస్థాయిలో ఆక్రోశించారు. "ఓట్లు మీరే వేసుకున్నారు.. గెలుపు మీదేనని ప్రకటించు కున్నారు. ఇంకా ప్రజలతో, ప్రజాస్వామ్యంతో పనేంటి ? ఎన్నికల్లో పారదర్శకత అనేదానికి విలువేంటి ? స్వేచ్ఛ, నిష్పక్షపాతం అనేదానికి అర్థం ఏంటి ?" అని ఎక్స్‌లో సుదీర్ఘపోస్టు పెట్టారు. అంతేకాదు.. ఇది ప్రజా తీర్పు కాదని తేల్చేశారు. కూటమి పార్టీల నిజమైన జయభేరి కాదని,. ప్రజల గొంతు నొక్కి, ప్రతిపక్షాలను అణచివేసి, సాధించిన బలవంతపు గెలుపగా షర్మిల అభివర్ణించారు.

షర్మిల చేసిందేంటి?

వాస్తవానికి ఇప్పుడు కూటమిపై విమర్శలు చేస్తున్న షర్మిల.. కీలక ఎన్నికల సమయంలో ఏం చేశారన్నది ప్రశ్న. ఎన్నికల వేళ కుమార్తె వివాహం ఉందన్న కారణంగా.. అసలు అభ్యర్థుల ఎంపికపైనే ఆమె దృష్టి పెట్టలేదు. అంతేకాదు.. అసలు ఈ విషయంతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నట్టుగానే ఆమె వ్యవహరించారు. కనీసం క్షేత్ర స్థాయిలో కూటమి బలాబలాలు ఎలా ఉన్నాయి? కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న మద్దతు ఎంత? ఎవరిని నిలిపితే.. గెలుస్తారు? అనే ముఖ్యమైన నాలుగు పాయింట్లను కూడా ఆమె పట్టించుకోలేక పోవడం గమనార్హం.

ఎవరికి వారే..

షర్మిల దాదాపు కాడి పడేయడంతో క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ నాయకులు కూడా ఎవరికి వారే అన్నట్టుగా వ్యవహరిం చారు. ఎక్కడికక్కడ నాయకులు ఇష్టానుసారంగానే వ్యవహరించారు. ప్రజలను కలుసుకున్నది.. వారిని తమ వైపు తిప్పుకొన్నది కూడా లేదు. దీంతో కాంగ్రెస్‌కు-ప్రజలకు మధ్య దూరం పెరిగిపోయింది. మరోవైపు.. కీలక ఎన్నికల సమయంలోనే సోదరుడు జగన్‌తో జగడం పెట్టుకోవడం.. బెంగళూరు ప్యాలెస్‌ను తన కుమార్తె వివాహానికి ఇవ్వడం లేదన్న విషయాన్ని భారీ ఎత్తున హైలెట్ చేయడంతో ఇది కూడా.. షర్మిల రాజకీయాలపై మరకలు పడేలా చేసిందన్న వాదన ఉంది.ఈ నేపథ్యంలోనే ప్రజలు పూర్తిగా కాంగ్రెస్ ను మరిచిపోయారు. ఇలా సంస్థాగతంగా, వ్యక్తిగతంగా అనేక లోపాలు పెట్టుకుని.. వాటిని సరిచేసుకునేందుకు కూడా దృష్టి పెట్టని షర్మిల.. ఇప్పుడు ప్రజలు ఇచ్చిన తీర్పునకు పెడార్థాలు తీయడంలో ఔచిత్యం ఏంటన్నది కూటమిలోని కొందరు నాయకులు అడుగుతున్న ప్రశ్న. ముందు సొంత ఇంటిని చక్క బెట్టుకుని ప్రజల మెప్పు పొందాలని కొందరు సూచిస్తున్నారు.

సంపాదకీయం

మౌనం వ్యూహం కాదు!

అరుణాచల్ ప్రదేశ్‌లోని అసఫిలా, టక్సింగ్, లాంగ్జు ప్రాంతాల్లో చైనా సైన్యం (పీఎల్‌ఏ) అతిక్రమణలకు పాల్పడుతోందన్న వార్తలు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. వాస్తవాలు స్పష్టంగా లేవు, అధికారికంగా అంగీకరించలేదు. కానీ ఈ సరిహద్దులో ఏదో అసాధారణంగా జరుగుతోందనడానికి సంకేతాలున్నాయి. జూన్ 26న 'నావ్ వెల్ఫేర్ సొసైటీ' అనే స్థానిక గిరిజన సంఘం, చైనా సైన్యం టక్సింగ్ చుట్టుపక్కల భారత భూభాగాన్ని ఆక్రమించి, సంప్రదాయ మేత, వేట భూముల్లో రోడ్లు, వంతెనలు, శిబిరాలు నిర్మించిందని జిల్లా అధికారులకు లేఖ రాసింది. సైన్యం ఈ ఆరోపణలను "తప్పు, ఆధారం లేనివి" అని కొట్టిపారేసింది. చైనా సైనికులు భారత్ గుర్తించే వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ)కు ఆరు నుంచి ఏడు కిలోమీటర్ల లోపల గుడారాలు వేశారని నివేదికలు చెబుతున్నాయి. అక్టోబర్ 22న రాజస్థాన్‌లోని అల్వార్‌లో ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) డైరెక్టర్ జనరల్ శత్రుజీత్ సింగ్ కపూర్, "అరుణాచల్‌లో పలుచోట్ల ఎదురుపడిన పరిస్థితి వచ్చింది, అది ఇంకా కొనసాగుతోంది" అన్నారు; సమస్య ఎంత విస్తృతమో తెలిపిన తొలి అధికారిక మాట ఇదే. విదేశాంగ శాఖ ప్రతినిధి వివరాలకు రక్షణ శాఖను అడగమని చెబుతూ, చైనా బలగాలు నిర్దేశిత గస్తీ పద్ధతుల నుంచి పక్కకు తప్పినప్పుడు పరిస్థితి "అప్పుడప్పుడు చెదిరిపోతుంది" అన్నారు. చైనా ప్రతినిధి అక్టోబర్ 26న తమది "సాధారణ సరిహద్దు గస్తీ" అని చెప్పారు. ముఖ్యమంత్రి పెమా ఖాండూ అక్టోబర్ 29న ఇంకా స్పష్టంగా, "అతిక్రమణ జరిగింది, అది జరుగుతూనే ఉంటుంది" అన్నారు; మెక్‌మహాన్ రేఖను చైనా గుర్తించకపోవడమే కారణమన్నారు. ఏ పక్షమూ ఎదురుపడటాన్ని ఖండించలేదు. ఈ ప్రతిష్టంభన, ఆగస్టు 25న బీజింగ్‌లో జరిగిన 25వ ప్రత్యేక ప్రతినిధుల చర్చలు, సరిహద్దు వ్యవహారాల సంప్రదింపుల యంత్రాంగం (డబ్ల్యూఎంసీసీ) సమావేశాలు, సెప్టెంబర్ 12-13న న్యూఢిల్లీలో బ్రిక్స్ సదస్సుకు షీ జిన్‌పింగ్ దాదాపు ఏడేళ్ల తర్వాత చేసిన పర్యటన మధ్య కూడా కొనసాగిందని నివేదికలు చెబుతున్నాయి.

తూర్పు సెక్టార్‌లో చైనా అతిక్రమణలు కొత్తవి కావు. గతంలో అంతర్జాతీయ సరిహద్దుకు దక్షిణాన చైనా ఆక్రమణలు నామ్కా చూ, సుమ్డొరొంగ్ చూ లోయలు, లాంగ్జువంటి కొన్ని పాకెట్లకే పరిమితం; మిగతాచోట్ల ఎల్‌ఏసీ, సరిహద్దు ఒకటే. చైనా ఇప్పుడు మరింత లోతుగా చొరబడి ఉంటే, కొత్త ప్రాంతాల్లో నిలిచి ఉంటే, లేదా భారత గస్తీ బృందాలను కొన్ని ప్రాంతాలకు వెళ్లకుండా అడ్డుకుంటే, ఇది తీవ్రమైన పరిణామమే, అయితే ఊహించనిది కాదు. 2020లో తూర్పు లద్దాఖ్‌లో చేసినదాన్ని తూర్పు సెక్టార్‌లోనూ చైనా ప్రయత్నించవచ్చని చాలామంది హెచ్చరించారు. చైనా వ్యాఖ్యాతలు ఏమీ దాచుకోవడం లేదు: ఐటీబీపీ డీజీ మాట్లాడిన మరుసటి రోజే ఒకరు, చైనా "కనీస లక్ష్యం" 1959 రేఖను అమలు చేయడమేనని, పశ్చిమ సెక్టార్‌లో అది చాలావరకు సాధించిన చైనా తూర్పు సెక్టార్‌లోనూ అమలు చేసే అవకాశం "చాలా ఎక్కువ" అని రాశారు. 1959 నాటి ఎల్‌ఏసీకి భారత్ వద్ద విలువ లేదు. చైనా ఆ రేఖను 1914నాటి పటాల అక్షాంశాలను ప్రస్తుత పటాలపై బదిలీ చేసి, ఎత్తైన జలవిభాజక రేఖను విస్మరించి నిర్ణయిస్తుంది; ఈ పద్ధతి శాస్త్రీయం కాదని భారత్ ఎప్పుడూ అంగీకరించలేదు. ఎల్‌ఏసీ అంటే క్షేత్రస్థాయిలో వాస్తవంగా ఉన్న నియంత్రణ రేఖ అని, ఊహాత్మక లేదా చారిత్రక రేఖ కాదని 1993 శాంతి, ప్రశాంతత ఒప్పందం చర్చల్లో భారత్ స్పష్టం చేసింది. 2005 రాజకీయ పారామితుల ఒప్పందం సరిహద్దు పరిష్కారంలో "సరిహద్దు ప్రాంతాల వాస్తవ పరిస్థితి"ని పరిగణనలోకి తీసుకోవాలని కూడా నిర్దేశిస్తుంది. చైనా అతిక్రమణలు ఎల్‌ఏసీని కచ్చితంగా గౌరవించాలని, యథాతథ స్థితిని ఏకపక్షంగా మార్చకూడదని చెప్పే ఒప్పందాలకు విరుద్ధం. పైగా చైనా ఇప్పుడు ఎల్‌ఏసీని సార్వభౌమత్వ పదాల్లో నిర్వచిస్తోంది, ఇది ఆ భావనకే విరుద్ధం, ఎందుకంటే 1993లో రెండు దేశాలు ఈ పదాన్ని తొలిసారి వాడినప్పుడు, ఎల్‌ఏసీ ప్రస్తావన సరిహద్దు అంశంపై తమ స్థానాలకు భంగం కలిగించదని స్పష్టంగా చెప్పుకున్నాయి. భారత్ మాత్రం ఎల్‌ఏసీపై "భిన్న అవగాహనలు" ఉన్నాయని తరచూ అంటోంది; ఇది చైనా అతిక్రమణలకు కొంత చట్టబద్ధత ఇచ్చి, సొంత స్థానాన్ని బలహీనపరుస్తుంది. 1996 ఒప్పందం పటాల మార్పిడి ద్వారా ఎల్‌ఏసీ మొత్తం అలైన్‌మెంట్‌పై "ఉమ్మడి అవగాహన"కు రావాలని కూడా నిర్దేశించింది. ఆగస్టు ఎనిమిది అంశాల ఏకాభిప్రాయంలోని "ఎల్‌ఏసీపై అవగాహనను మెరుగుపరచడం" అనే భావనను భారత్ లాంఛనప్రాయం చేయకపోవడం మంచిదని, ఎందుకంటే రెండు దశాబ్దాలుగా చైనా కోరుకుంటున్నది ఆ ఉమ్మడి అవగాహన కట్టుబాటు నుంచి తప్పించుకోవడమే. అస్పష్టత, ముక్కలుగా భూమిని కోసుకునే 'సలామీ స్లైసింగ్' వ్యూహంలో ఉన్న పక్షానికి లాభం.

ప్రతి అతిక్రమణనూ ప్రచారం చేయాలని దీని అర్థం కాదు. కానీ తీరు మారితే, చొరబాట్లు కొత్త ప్రాంతాలకు విస్తరిస్తే, లేదా చైనా భౌతిక ఉనికి పెరిగితే, పరిస్థితి చాలా తీవ్రమవుతుంది. గతంలో ప్రభుత్వం వాటిని బహిరంగపరిచింది: 1966లో చైనా బలగాలు ముందుకొచ్చినప్పుడు విషయం బయటపెట్టి పార్లమెంటులో చర్చించారు; 2020లో తూర్పు లద్దాఖ్‌లో అతిక్రమణలనూ అంగీకరించారు, అయితే ఆ తర్వాత పారదర్శకత కొరవడటం చూసిందే. తిరస్కరణలు, గందరగోళ సంకేతాల ధోరణి మరింత బహిరంగ సలామీ స్లైసింగ్‌ను ప్రోత్సహిస్తుంది. ఎలా స్పందించాలన్న ప్రశ్నకు అనుభవమే సమాధానం: 2014 సెప్టెంబర్‌లో షీ భారత్ పర్యటన తొలి రోజే ప్రధాని మోదీ చుమార్ అతిక్రమణను ఆయనతో ప్రస్తావించారు; యథాతథ స్థితి పునరుద్ధరణకు చైనా అంగీకరించడంలో అది కీలకం. తూర్పు లద్దాఖ్‌లో మాత్రం 2020 ఏప్రిల్ నాటి యథాతథ స్థితి ఆరేళ్ల తర్వాతా పూర్తిగా పునరుద్ధరణ కాలేదన్న విషయం ఇక్కడ ప్రస్తావనార్హం. కాబట్టి చైనా పద్ధతిని, అంటే చిన్న చిన్న లాభాలను కలిపి తనకు అనుకూలమైన కొత్త పరిస్థితిని సృష్టించే ఆటను, భారత్ సాగనివ్వకూడదు. భారత వైపు ఎల్‌ఏసీ లోపల చైనా బలగాలు ఉంటే, లేదా భారత బలగాల క్రమమైన గస్తీని పీఎల్‌ఏ అడ్డుకుంటే, దాన్ని బహిరంగంగా అంగీకరించడమే మేలు. నిజాయితీ బీజింగ్‌తో వ్యవహరించే ఢిల్లీ చేతిని బలపరుస్తుంది, బలహీనం చేయదు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్న ఈ సందర్భంలో, ప్రభుత్వం పార్లమెంటుకు, ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. అరుణాచల్ ప్రజల మాటలను నిర్లక్ష్యం చేయకుండా, భయాందోళనలు సృష్టించకుండా, వాస్తవాలు చెప్పడమే సరైన మార్గం.

పనికొచ్చే పలుకు



గత అనుభవమే నిజమైన జ్ఞానం!

జీవితంలో ప్రతి ఒక్కరికీ ఎదగాలని, ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆశ ఉంటుంది. అయితే ప్రతి ప్రయాణం విజయాలతోనే సాగదు. కొన్నిసార్లు ఎదురుదెబ్బలు తగులుతాయి. నమ్మినవాళ్లు దూరమవుతారు. చేసిన ప్రయత్నాలు విఫలమవుతాయి. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముడతాయి. మన సామర్థ్యంపై మనకే అనుమానం కలుగుతుంది. అలాంటి సమయంలో కొందరు నిరాశతో కుంగిపోతే, మరికొందరు ఆ కష్టాలనే తమ ఎదుగుదలకు పునాదులుగా మార్చుకుంటారు. నిజానికి కష్టకాలం మనకు ఎన్నో జీవిత పాఠాలు నేర్పిస్తుంది. మన బలహీనతలు ఏమిటి? ఎక్కడ తప్పు చేశాం? ఎవరిని అతిగా నమ్మాం? ఏ విషయంలో క్రమశిక్షణ కోల్పోయాం? ఇలాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికినప్పుడే మనలో మార్పు మొదలవుతుంది. అందుకే జీవితం మళ్లీ ఎదిగే అవకాశం ఇచ్చినప్పుడు గతాన్ని పూర్తిగా మర్చిపోకూడదు. కష్టకాలం నేర్పిన పాఠాలను గుర్తుంచుకోవాలి.

ఒక వ్యక్తి వ్యాపారంలో భారీగా నష్టపోయాడనుకుందాం. ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. ఆ సమయంలో అనవసర ఖర్చులు తగ్గించుకోవడం, ప్రతి రూపాయి విలువ తెలుసుకోవడం, సరైన వ్యక్తులను ఎంచుకోవడం నేర్చుకున్నాడు. కొంతకాలానికి మళ్లీ వ్యాపారాన్ని ప్రారంభించే అవకాశం వచ్చింది. ఇప్పుడు గత అనుభవాలను మర్చిపోయి పాత తప్పులే చేస్తే మళ్లీ నష్టపోవాల్సి వస్తుంది. అదే అనుభవాలను పాఠాలుగా స్వీకరించి ఆచితూచి అడుగులు వేస్తే విజయానికి బాటలు పడతాయి. ఈ సూత్రం వ్యాపారానికే కాదు.. ఉద్యోగం, కుటుంబం, స్నేహాలు, వ్యక్తిగత సంబంధాలు ఇలా ప్రతి విషయంలోనూ వర్తిస్తుంది. అయితే ఒకసారి విజయం సాధించగానే కొందరిలో అహంకారం పెరుగుతుంది. తమకంటే తెలివైనవారు ఎవరూ లేరన్న భావనతో ఇతరుల సలహాలను పట్టించుకోరు. ఇది మరో పతనానికి ఆరంభం కావచ్చు. అందుకే ఎదిగిన కొద్దీ వినయం పెరగాలి. వినయం అంటే మనల్ని మనం తక్కువ చేసుకోవడం కాదు.. ఇంకా నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని అంగీకరించడం. మన విజయం ఇతరులను కించపరిచేందుకు కాదు, మన వ్యక్తిత్వాన్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడాలి.

మళ్లీ ఎదిగే అవకాశం వచ్చినప్పుడు లక్ష్యంపై పూర్తి దృష్టి పెట్టాలి. గతంలో ఎదురైన అవమానాలకు సమాధానం చెప్పాలనే ఆవేశంతో కాకుండా, భవిష్యత్తులో సాధించాల్సిన విజయాల కోసం పనిచేయాలి. ఇతరులతో పోల్చుకోవడం, పక్కవారి ఎదుగుదలను చూసి అసూయపడటం, అనవసరమైన విషయాలతో సమయాన్ని వృథా చేయడం మానుకోవాలి. ప్రతిరోజూ కొంత సమయాన్ని మన లక్ష్యాల కోసం కేటాయించాలి. సమయపాలన, ఆరోగ్యం, ఆర్థిక క్రమశిక్షణ, నిరంతర అభ్యాసం మన జీవనశైలిలో భాగం కావాలి. ఫలితం వెంటనే రాలేదని నిరుత్సాహపడకూడదు. ఎందుకంటే చిన్న చిన్న ప్రయత్నాలే కొంతకాలానికి పెద్ద విజయాలుగా మారతాయి. గుర్తుంచుకోండి.. కష్టకాలం నేర్పిన పాఠాలు మనకు రక్షణ కవచాలు. వినయం మన వ్యక్తిత్వానికి అందం. క్రమశిక్షణ విజయానికి పునాది. జీవితం మరో అవకాశం ఇచ్చినప్పుడు గతంలో కోల్పోయిన వాటిని తలుచుకుంటూ ఆగిపోకండి. ఈసారి మరింత పరిణతితో, పట్టుదలతో ముందడుగు వేయండి. రెండో అవకాశం రావడం అదృష్టం కావచ్చు.. కానీ దాన్ని విజయంగా మార్చుకోవడం మాత్రం మన చేతుల్లోనే ఉంటుంది!

'దూకుడు'కు ప్రజాతీర్పుతో బ్రేక్!




అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లకు ఎదురుదెబ్బ.. కాంగ్రెస్‌పై డెమోక్రాట్ల పట్టు.. ట్రంప్ విధానాలపై ప్రజాగ్రహానికి ప్రతిబింబం.. 2020 నాటి వైఖరికి భిన్నంగా ఓటమిని అంగీకరించిన అధ్యక్షుడు.. అయినా రాజకీయ బాధ్యత స్వీకరించేందుకు నిరాకరణ.. అమెరికా ప్రజాస్వామ్యానికి ఈ ఎన్నికలు ఇస్తున్న సందేశమేమిటి?

అమెరికా రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాయకత్వంలోని రిపబ్లికన్ పార్టీకి 2026 మధ్యంతర ఎన్నికలు గట్టి ఎదురుదెబ్బను మిగిల్చాయి. అధికారంలో ఉన్న అధ్యక్షుడి పాలనకు ప్రజామోదం ఏ స్థాయిలో ఉందో పరీక్షించే ఈ ఎన్నికల్లో ఓటర్లు ట్రంప్ విధానాలపై తమ అసంతృప్తిని స్పష్టంగా వ్యక్తం చేశారు. ప్రతినిధుల సభతో పాటు సెనేట్‌లోనూ డెమోక్రాట్లు ఆధిపత్యం సాధించడంతో అమెరికా కాంగ్రెస్‌పై వారి పట్టు బిగిసింది. సంప్రదాయంగా రిపబ్లికన్లకు బలమైన ప్రాంతాల్లోనూ డెమోక్రాట్లు విజయాలు సాధించడం ఈ ఫలితాల్లో ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. సాధారణంగా అధ్యక్ష ఎన్నికలకు రెండేళ్ల తర్వాత జరిగే మధ్యంతర ఎన్నికలను అధికారంలో ఉన్న ప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణగా పరిగణిస్తారు. అధ్యక్షుడి విధానాలు, ఆర్థిక పరిస్థితులు, ప్రజా సంక్షేమం, విదేశాంగ వ్యవహారాలపై ఓటర్లు తమ అభిప్రాయాన్ని బ్యాలెట్ ద్వారా వెల్లడిస్తారు. ఈసారి ట్రంప్ స్వయంగా ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొని, తన పాలనకు ప్రజామోదం కోరారు. అయితే ఫలితాలు మాత్రం ఆయనకు అనుకూలంగా రాలేదు. ద్రవ్యోల్బణం, నిత్యావసరాల ధరలు, ఇంధన వ్యయాలు, వాణిజ్య సుంకాలు, ఇరాన్‌తో యుద్ధ పరిణామాలు ప్రజలపై ప్రభావం చూపినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై అమెరికా ఆధిపత్యాన్ని పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చిన ట్రంప్‌కు దేశీయ ఆర్థిక పరిస్థితులే రాజకీయ బలహీనతగా మారాయి. ప్రజలకు కావాల్సింది కేవలం జాతీయవాద నినాదాలు, విదేశాంగ దూకుడు మాత్రమే కాదని, తమ కుటుంబాల ఆర్థిక భద్రత, ఉపాధి అవకాశాలు, కొనుగోలు శక్తి, భవిష్యత్తుపై భరోసా కూడా ముఖ్యమని ఈ తీర్పు చాటిచెప్పింది. ప్రజల రోజువారీ జీవితాలను ప్రభావితం చేసే అంశాలను విస్మరిస్తే ఎంతటి ప్రజాకర్షణ కలిగిన నాయకుడైనా ఓటమి నుంచి తప్పించుకోలేడని ఎన్నికలు మరోసారి నిరూపించాయి.

ఈ ఎన్నికల ఫలితాల కంటే వాటిపై ట్రంప్ స్పందించిన తీరు అంతర్జాతీయంగా మరింత చర్చకు దారితీసింది. 2020 అధ్యక్ష ఎన్నికల్లో జో బైడెన్ చేతిలో ఓటమిని అంగీకరించకుండా ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు చేయడం, న్యాయస్థానాల్లో సవాళ్లు విసరడం, చివరకు 2021 జనవరి 6న క్యాపిటల్ భవనంపై ఆయన మద్దతుదారులు దాడికి దిగడం అమెరికా ప్రజాస్వామ్య చరిత్రలో మాయని మచ్చగా మిగిలిపోయాయి. ఎన్నికల ఫలితాలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్య సంస్థల విశ్వసనీయతపైనే సందేహాలు రేకెత్తించిన ట్రంప్, ఇప్పుడు తన పార్టీ పరాజయాన్ని అంగీకరించడం గమనార్హం. డెమోక్రాట్ల విజయాన్ని గుర్తిస్తూ వారితో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించడం కొంత సానుకూల పరిణామమే.

అయితే ఈ అంగీకారంలోనూ ఆయన రాజకీయ చతురత కనిపిస్తోంది. ఓటమికి తన పాలనలోని లోపాలు కారణం కాదని, తాను నేరుగా ఎన్నికల బరిలో లేకపోవడమే ఫలితాలపై ప్రభావం చూపిందని వ్యాఖ్యానించడం ద్వారా రాజకీయ బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఇరాన్‌తో యుద్ధం కూడా రిపబ్లికన్ల ఓటమికి ఒక కారణమై ఉండవచ్చని అంగీకరించినప్పటికీ, తన నిర్ణయాలను సమర్థించుకోవడం మానలేదు. డెమోక్రాట్లు ప్రతిపాదించే చట్టాలు తనకు ఆమోదయోగ్యంగా లేకపోతే వీటో అధికారాన్ని ఉపయోగిస్తానని హెచ్చరించారు. అంటే ఎన్నికల ఫలితాలను అంగీకరించడం ఒక ఎత్తయితే, వాటి ఆధారంగా రాజకీయ వైఖరిలో మార్పు తీసుకురావడం మరో ఎత్తు. ప్రజాస్వామ్యంలో ఓటమిని అంగీకరించడం బలహీనత కాదు. ప్రజల తీర్పును గౌరవించడం ప్రతి నాయకుడి కనీస బాధ్యత. 2020 నాటి పరిణామాలతో పోలిస్తే తాజా స్పందన అమెరికా ప్రజాస్వామ్య వ్యవస్థపై కొంత విశ్వాసాన్ని పునరుద్ధరించే అంశమే. అయితే ఓటమిని అంగీకరించడంతోనే బాధ్యత పూర్తికాదు. ప్రజలు ఎందుకు వ్యతిరేకించారో గుర్తించి, విధానాల్లో అవసరమైన మార్పులు చేసుకోవడమే నాయకత్వానికి పరీక్ష. ట్రంప్ ఆ పరీక్షను ఎలా ఎదుర్కొంటారన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

మరోవైపు డెమోక్రాట్ల విజయంతో అమెరికా అధికార వ్యవస్థలో కీలకమైన సమతుల్యత మారనుంది. కాంగ్రెస్‌లో రెండు సభలపైనా వారి ఆధిపత్యం ఏర్పడటంతో ట్రంప్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై పర్యవేక్షణ పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ బిల్లులను అడ్డుకోవడం, కీలక నియామకాలపై అభ్యంతరాలు వ్యక్తం చేయడం, పాలనా నిర్ణయాలపై విచారణలు చేపట్టడం వంటి అవకాశాలు డెమోక్రాట్లకు లభిస్తాయి. దీంతో రాబోయే రెండేళ్లు అమెరికాలో అధికార పక్షం, ప్రతిపక్షం మధ్య రాజకీయ ఘర్షణలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే దీనివల్ల ట్రంప్ పాలన పూర్తిగా స్తంభించిపోతుందని భావించడం సరికాదు. అమెరికా రాజ్యాంగం అధ్యక్షుడికి కొన్ని స్వతంత్ర అధికారాలను కల్పించింది. విదేశాంగ విధానం, వాణిజ్య సుంకాలు, కార్యనిర్వాహక నిర్ణయాల విషయంలో ఆయనకు ఇంకా గణనీయమైన స్వేచ్ఛ ఉంటుంది. ఈ పరిణామాలు అంతర్జాతీయ రాజకీయాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం చూపవచ్చు. భారత్‌కు కూడా అమెరికాతో వాణిజ్య సంబంధాలు, రక్షణ సహకారం, సాంకేతిక భాగస్వామ్యం, వీసా విధానాల విషయంలో ఈ రాజకీయ మార్పులు కీలకం కానున్నాయి. ట్రంప్ అనుసరిస్తున్న రక్షణాత్మక వాణిజ్య విధానాలపై కాంగ్రెస్‌లో ఒత్తిడి పెరిగితే భారత్‌కు కొన్ని కొత్త అవకాశాలు ఏర్పడవచ్చు. అయితే అమెరికా జాతీయ ప్రయోజనాల విషయంలో పార్టీల మధ్య కొనసాగింపు ఉంటుందన్న వాస్తవాన్ని విస్మరించరాదు. డెమోక్రాట్ల ముందున్న సవాలు కూడా చిన్నదేమీ కాదు. ట్రంప్‌పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను తమ విజయంగా మలుచుకోవడం ఒక ఎత్తయితే, మెరుగైన పాలన అందించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మరో ఎత్తు. ప్రతీకార రాజకీయాలకు ప్రాధాన్యమివ్వకుండా ప్రజల ఆర్థిక సమస్యలు, ఉపాధి, సామాజిక భద్రతపై దృష్టి సారించాల్సిన బాధ్యత వారిపై ఉంది. అంతిమంగా ఈ ఎన్నికలు ప్రపంచానికి ఇచ్చిన సందేశం ఒక్కటే.. అధికారం ఎంత బలంగా కనిపించినా ప్రజల తీర్పు ముందు తలవంచక తప్పదు. ప్రజాస్వామ్యంలో నాయకులు శాశ్వతం కాదు.. ప్రజల విశ్వాసమే నిజమైన రాజకీయ బలం! ■



జ్ఞానం మనకు ఎన్నో విషయాలను పరిచయం చేస్తుంది. అనుభవం వాటిని ఎలా ఆచరించాలో నేర్పిస్తుంది. కానీ వివేకం మాత్రమే ఎప్పుడు, ఎక్కడ, ఎలా వ్యవహరించాలో తెలియజేస్తుంది. ఎక్కువ విషయాలు తెలిసినంత మాత్రాన ఎవరూ గొప్పవారు కాలేరు. తెలిసిన విషయాలను లోతుగా అర్థం చేసుకొని, పరిస్థితులను బట్టి సరైన నిర్ణయాలు తీసుకునేవారే నిజమైన విజేతలు. ఎందుకంటే జ్ఞానం మన ఆలోచనలకు పదును పెడితే.. అనుభవం వాటికి పరిపక్వతనిస్తుంది. వివేకం మాత్రం మన వ్యక్తిత్వానికి విలువను తెస్తుంది. తెలుసుకోవడం గొప్ప కాదు.. తెలిసిన దాన్ని సరిగ్గా ఉపయోగించుకోవడమే అసలైన గొప్పతనం!

-మహాదేవ

వింతల్లో వింతలు

చిన్న రబ్బర్ బ్యాండ్.. భారీ ప్రపంచ రికార్డు!



సాధారణంగా రబ్బర్ బ్యాండ్‌తో ఏదైనా కట్టేస్తాం.. కానీ అమెరికాలోని డెట్రాయిట్‌కు చెందిన క్లాడ్ పి. మూర్ మాత్రం వాటితో ఏకంగా ప్రపంచ రికార్డునే చుట్టేశాడు! 2015లో మొదలుపెట్టిన ఈ ప్రయత్నం పదకొండేళ్లకు 11,578 పౌండ్ల (5,251 కిలోల) భారీ రబ్బర్ బ్యాండ్ బంతిగా రూపుదిద్దుకుంది. ఏనుగు బరువుతో సమానమైన ఈ బంతిని క్రేన్ సాయంతో తూకం వేయగా గిన్నిస్ రికార్డు దక్కింది. గతంలో ఉన్న రికార్డును కూడా బద్దలుకొట్టాడు. చిన్నప్పటి సరదా.. పట్టుదల ఉంటే ఎంత పెద్దదైనా అవుతుందని క్లాడ్ నిరూపించాడు. ఇక ఆయన ఇంట్లో రబ్బర్ బ్యాండ్ కనిపిస్తే మాత్రం ఎవరూ చిన్నచూపు చూడకూడదేమో!

కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్..

తొలి వన్డేలో కివీస్‌పై భారత్ ఘనవిజయం





కివీస్‌తో తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో భారత్ గెలుపు

వర్షం కారణంగా లక్ష్యాన్ని 143 పరుగులకు కుదింపు

విరాట్ కోహ్లీ అద్భుతమైన 74 పరుగుల ఇన్నింగ్స్

భారత పేసర్లు అర్ష్‌దీప్, గుర్నూర్, కంబోజ్ అద్భుత ప్రదర్శన

185 పరుగులకే కుప్పకూలిన న్యూజిలాండ్ జట్టు

ఆక్లాండ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. వర్షం పదేపదే అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (74) క్లాస్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. ఈ విజయంతో ఐదు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. అంతకుముందు టాస్ గెలిచిన భారత్ ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత యువ పేస్ త్రయం అర్ష్‌దీప్ సింగ్, గుర్నూర్ బ్రార్, అన్షుల్ కంబోజ్ అద్భుతంగా రాణించారు. మేఘావృతమైన వాతావరణాన్ని సద్వినియోగం చేసుకుంటూ కివీస్ బ్యాటర్లను ఆరంభం నుంచే ఒత్తిడిలోకి నెట్టారు. అర్ష్‌దీప్ సింగ్ 4 వికెట్లతో చెలరేగగా, గుర్నూర్ 3, అన్షుల్ 2 వికెట్లు పడగొట్టారు. వీరి దెబ్బకు న్యూజిలాండ్ జట్టు 40.2 ఓవర్లలో 185 పరుగులకే కుప్పకూలింది. కివీస్ జట్టులో ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ (38), గ్లెన్ ఫిలిప్స్ (30) కాసేపు నిలదొక్కుకునే ప్రయత్నం చేశారు. అయితే చివర్లో బ్లెయిర్ టిక్నర్ కేవలం 23 బంతుల్లో 4 సిక్సర్లతో 34 పరుగులు చేసి అనూహ్యంగా మెరిశాడు. అయినప్పటికీ కివీస్ జట్టు 200 పరుగుల మార్కును కూడా దాటలేకపోయింది. లక్ష్య ఛేదనలో టీమిండియా ఆరంభంలోనే ఒక వికెట్ కోల్పోయినా, విరాట్ కోహ్లీ తన క్లాస్ ఆటతీరుతో ఆకట్టుకున్నాడు. వన్డే ఫార్మాట్‌లో తన 80వ అర్ధశతకాన్ని నమోదు చేసిన కోహ్లీ, మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (37)తో కలిసి రెండో వికెట్‌కు 113 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. భారత ఛేదన సమయంలో వర్షం రెండుసార్లు అంతరాయం కలిగించడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతి (డీఎల్ఎస్) ప్రకారం లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా సవరించారు.

ఈ భాగస్వామ్యంతో భారత్ విజయం దాదాపు ఖాయమైంది. అయితే, లక్ష్యానికి చేరువవుతున్న సమయంలో భారత్ వరుసగా వికెట్లు కోల్పోయి కాస్త తడబడింది. అయినప్పటికీ, చివరకు 22.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 143 పరుగులు చేసి సునాయాసంగా విజయాన్ని అందుకుంది.

స్పోర్ట్స్


రోహిత్ భాయ్ చేసిన
ఆ రనౌటే మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్: గిల్

తొలి వన్డేలో న్యూజిలాండ్‌పై 5 వికెట్ల తేడాతో భారత్ విజయం

యువ బౌలర్లు అన్షుల్ కంబోజ్, గుర్నూర్ బ్రార్ అద్భుతంగా రాణించారని ప్రశంస

లక్ష్య ఛేదనలో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ మా పనిని సులభం చేసిందన్న కెప్టెన్

స్థిరత్వంతో ఇదే ప్రదర్శన కొనసాగించడమే లక్ష్యమని స్పష్టం



న్యూజిలాండ్ తో వన్డే సిరీస్ ను భారత జట్టు విజయంతో ప్రారంభించింది. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 5 వికెట్ల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం) కివీస్‌పై ఘన విజయం సాధించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, విజయం అనంతరం మాట్లాడుతూ జట్టు ప్రదర్శనపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశాడు. ముఖ్యంగా సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మ చేసిన ఒకే ఒక్క రనౌట్, మ్యాచ్ గతిని పూర్తిగా మార్చేసిందని ప్రశంసించాడు. మ్యాచ్ అనంతరం గిల్ మాట్లాడుతూ, "మా బౌలింగ్, ఫీల్డింగ్ ఈరోజు చాలా అద్భుతంగా ఉన్నాయి. ముఖ్యంగా రోహిత్ భాయ్ చేసిన రనౌట్ ఆటలో పరిస్థితిని మా వైపు తిప్పింది. అదే మ్యాచ్‌కు కీలక మలుపు అని నేను భావిస్తున్నాను. మిచెల్, ఫిలిప్స్ మధ్య భాగస్వామ్యం ప్రమాదకరంగా మారుతున్న దశలో ఆ వికెట్ పడటం మాకు ఎంతో కలిసొచ్చింది. వారు గతంలో భారత్‌లో కూడా అద్భుతంగా ఆడారు. వారిద్దరినీ విడదీయడం కీలకం అయింది. ఓవరాల్‌గా ఇది ఒక గొప్ప జట్టు ప్రదర్శన" అని వివరించాడు. యువ బౌలర్ల ప్రదర్శనపై గిల్ ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించాడు. "ఇక్కడి పరిస్థితులకు అన్షుల్ కంబోజ్ లాంటి బౌలర్ కరెక్ట్‌గా సరిపోతాడు. అతను ఎప్పుడూ చురుగ్గా ఉంటూ బంతిని సీమ్ చేయడానికి ప్రయత్నిస్తాడు. పాత బంతితోనూ అతను చాలా ప్రభావవంతంగా ఉంటాడు. మరోవైపు, వికెట్ నుంచి పెద్దగా సహకారం అందని సమయంలో గుర్నూర్ బ్రార్ తన పేస్, అదనపు బౌన్స్‌తో ప్రభావం చూపగలడు. ఇవాళ వారిద్దరూ బౌలింగ్ చేసిన తీరు చూడటానికి అద్భుతంగా అనిపించింది" అని అన్నాడు. వర్షం కారణంగా మ్యాచ్‌కు పలుమార్లు అంతరాయం కలగడం, లక్ష్యాన్ని కుదించడం వంటి అంశాలపై స్పందిస్తూ, "ఒక బ్యాటర్ క్రీజులో కుదురుకున్న తర్వాత వర్షం పడి ఆట ఆగితే తిరిగి ఏకాగ్రత సాధించడం అంత సులభం కాదు. వర్షం తర్వాత పిచ్ వేగం కొద్దిగా పెరిగింది, బంతి మరింత చురుగ్గా కదిలింది. లక్ష్యం కూడా తగ్గడంతో మేం మా సాధారణ ఆట ఆడేందుకే ప్రయత్నించాం. ఆ సమయంలో విరాట్ భాయ్ ఆడిన తీరు మా పనిని చాలా సులభతరం చేసింది" అని గిల్ పేర్కొన్నాడు. తదుపరి మ్యాచ్‌కు జట్టులో చేయాల్సిన మార్పులపై అడగ్గా, "ప్రత్యేకంగా మార్పులేమీ అవసరం లేదు. మాకు స్థిరత్వమే ముఖ్యం. ఇదే ప్రదర్శనను మళ్లీ మళ్లీ పునరావృతం చేయగలిగితే, మేం చాలా మంచి స్థితిలో ఉంటాం" అని ధీమా వ్యక్తం చేశాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌట్ అయింది. వర్షం కారణంగా భారత్ లక్ష్యాన్ని 32 ఓవర్లలో 143 పరుగులుగా నిర్దేశించగా, జట్టు 22.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

అంతర్జాతీయ వేడుకల్లో ఇండియన్ హారర్ మేజిక్!

ప్రపంచవ్యాప్తంగా హాలోవీన్ వేడుకల జోరు మొదలైన నేపథ్యంలో థ్రిల్ పంచే భయానక చిత్రాలను ఇష్టపడే సినీ ప్రియుల కోసం కొన్ని ప్రత్యేకమైన సినిమాలు క్యూ కట్టాయి. సాధారణంగా హాలోవీన్ అనగానే విదేశీ దెయ్యాల కథలు గుర్తుకు వస్తాయి. కానీ ఈసారి భారతీయ క్లాసిక్స్ నుంచి హాలీవుడ్ భయానక చిత్రాల వరకు అన్నీ కలిపి పర్ఫెక్ట్ వాచ్‌లిస్ట్ సిద్ధమైంది. భయంతో వెన్నులో వణుకు పుట్టించే అగ్రశ్రేణి చిత్రాల విశేషాలు ఏంటో చూద్దాం.



ఈ జాబితాలో ముందుగా చెప్పుకోవాల్సింది తెలుగు, హిందీ ప్రేక్షకులను ఆకట్టుకున్న -తుంబాడ్-. దురాశ నేపథ్యంలో సాగే పీరియాడిక్ హారర్ డ్రామా ప్రేక్షకులను ఓ సరికొత్త భయానక ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. అలాగే రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన -భూత్-చిత్రం గురించి చెప్పాల్సిన పని లేదు. అజయ్ దేవగన్, ఊర్మిళ జంటగా నటించిన ఈ సైకలాజికల్ హారర్ సినిమా విడుదలైన రోజుల్లో సంచలనం సృష్టించింది.కామెడీతో పాటు భయన్ని పంచే ప్రియదర్శన్ చిత్రం -బూల్ బులయ్యా- ఎప్పటికీ ఎవ్వర్ గ్రీనే. అక్షయ్ కుమార్, విద్యాబాలన్ అద్భుత నటనతో చిత్రం క్లైమాక్స్ ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేస్తుంది. అలాగే బిపాసా బసు నటించిన -రాజ్- బాలీవుడ్‌లో హారర్ జోనర్‌కు సరికొత్త ఊపు తెచ్చింది. ఊటీ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ ప్రేమకథాత్మక భయానక చిత్రం నాటి యువతను విపరీతంగా ఆకట్టుకుంది. వీటితో పాటు టెలివిజన్ వేదికగా భయపెట్టే డిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రం -13దీ- కూడా ఈ జాబితాలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. మాధవన్ హీరోగా నటించిన ఈ చిత్రంలో టీవీలో వచ్చే సీరియల్ నిజ జీవితంలో జరగడం అనే యూనిక్ పాయింట్ ప్రేక్షకులను కట్టపడేస్తుంది.హాలీవుడ్ నుంచి -ది కంజురింగ్- , -హెరిడిటరీ- వంటి సినిమాలు నిజమైన దెయ్యాల అన్వేషణ, ప్రయోగాల ఆధారంగా భయానక అనుభూతిని ఇస్తాయి. ఇటీవలి కాలంలో వచ్చిన అజయ్ దేవగన్ -శైతాన్-, మమ్ముట్టి నటించిన బ్లాక్ అండ్ వైట్ పీరియడ్ హారర్ డ్రామా -భ్రమయుగం- సినిమాలు కూడా ఈ జాబితాలో చేరి ప్రేక్షకులను అబ్బురపరుస్తున్నాయి. మూఢనమ్మకాలు, చేతబడులు, పురాణాల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రాలు హాలోవీన్ రాత్రిని మరింత ఉత్కంఠభరితంగా మారుస్తున్నాయి. విదేశీ చిత్రాలకే పరిమితం కాకుండా మన దేశీయ సంస్కృతి, పురాణాలు .. అతీంద్రియ శక్తుల ఆధారంగా తెరకెక్కిన అద్భుతమైన 10 హారర్ సినిమాలను హాలోవీన్ రాత్రిలో వీక్షించడం ద్వారా సరికొత్త థ్రిల్‌ను ఆస్వాదించవచ్చు. ప్రేమికులకు ఈ చిత్రాలు మంచి అనుభూతిని ఇస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com